SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 28 జూలై 2022

ప్రభుత్వ కక్కుర్తి.....పేదల కంటతడి!

★ కేంద్రం పంపే ఉచిత బియ్యం పంపిణీ నిలిపివేత
★ సబ్సిడీ భారం తప్పించుకునే యత్నం
★ ధాన్యం సేకరణ ఆపేస్తామన్న కేంద్రం
★ వరి రైతుల్లో ఆందోళన

శతఘ్ని న్యూస్: మాది పేదల ప్రభుత్వం... పేద ప్రజలకు కడుపు నిండా బువ్వ పెట్టడమే మా ధ్యేయం...
– ఇది ముఖ్యమంత్రి జగన్ పదే పదే వల్లించే చిలక పలుకులు!
కానీ... పేదల నోటి దగ్గర ముద్దను సైతం లాగేసుకునేలా జగన్ ప్రభుత్వం చర్యలు ఉండడం అసలైన వాస్తవం!
రేషన్ బియ్యం ఉచిత పంపిణీకి సంబంధించి వైకాపా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను పరిశీలిస్తే ఇది ఇట్టే అర్థం అవుతుంది.
అసలు సంగతి తెలియాలంటే ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన (పీఎమ్ జీ కేఏవై) అనే కేంద్ర పథకాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్న తీరుతెన్నులు గమనించాలి. ఆ పథకాన్ని అమలు చేయడానికి తాజాగా వైకాపా ప్రభుత్వం పెట్టిన మెలిక ఏంటో గ్రహించాలి. దీనిపై కేంద్రం చేసిన హెచ్చరికను అర్థం చేసుకోవాలి. మొత్తానికి ఈ వివాదం అటు పేదలకు, ఇటు రైతులకు ఎలా ఆందోళన కలిగిస్తోందో తెలుసుకోవాలి.
ఇవన్నీ తెలిస్తే పేదలకు అందాల్సిన బియ్యంపై సైతం జగన్ ప్రభుత్వం ఎలాంటి రాజకీయం ఉపయోగిస్తోందో అవగతమవుతుంది. ఓ పక్క పథకాన్ని నిలిపివేసి కూడా ప్రజలను ఎలా అబద్ధపు ప్రచారంతో మభ్యపెడుతోందో తేటతెల్లమవుతుంది. చెప్పేదొకటి, చేసేదొకటిగా వ్యవహరించే జగన్ ప్రభుత్వం కుటిలత్వాన్ని బయటపెట్టే ఈ వ్యవహారం లోతుల్లోకి వెళ్లాలంటే పూర్వాపరాలేంటో ఓసారి చూడాలి.

★ అరుదైన పథకంపై అంతులేని నిర్లక్ష్యం

కరోనా నేపథ్యంలో ఉపాధి కోల్పోయి విలవిలలాడుతున్న పేదలకు ప్రయోజనం చేకూర్చాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఆత్మ నిర్భర్ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన పథకాన్ని 2020 ఏప్రిల్ లో ప్రారంభించింది. దీని ప్రకారం దేశ వ్యాప్తంగా పౌర సరఫరాల శాఖ ద్వారా అన్ని చౌక దుకాణాల నుంచి రేషన్ కార్డులు ఉన్న నిరుపేదలకు ఉచితంగా 5 కిలోల బియ్యం లేదా గోధుమలు, మరో 5 కిలోల పప్పు దినుసులు అందిస్తారు. ఇలా దేశవ్యాప్తంగా 81.35 కోట్ల మంది ప్రజలకు ఆకలి బాధ లేకుండా చేయాలనేది ప్రధాన లక్ష్యం. ఇందుకు దాదాపు రూ.1.7 లక్షల కోట్లు ఖర్చవుతుందని మొదట్లో అంచనా వేశారు. అంటే కేంద్రం పంపించే బియ్యాన్ని దేశంలోని రాష్ట్రాలు చౌక దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేయాలి. ఆ తర్వాత ఈ పథకాన్ని పొడిగిస్తూ వచ్చారు. ఇలా ఇప్పటి వరకు 5 విడతలుగా అమలు చేస్తున్నారు. ఈ పథకం ప్రపంచంలోనే అతి పెద్ద ఆహార భద్రత కార్యక్రమంగా నిలిచింది. దీని ద్వారా అమెరికా జనాభాకు రెండు రెట్ల మంది, యూకే జనాభాకు 12 రెట్ల మంది, యూరప్ జనాభాకు రెట్టింపు మంది పేదలు భారత దేశంలో ప్రయోజనం పొందుతారని ఇంటర్నేషనల్ మోనటరీ ఫండ్ అంచనా వేసింది. ఇంతటి అరుదైన పథకం అమలులో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందనడానికి అనేక దృష్టాంతరాలు ఉన్నాయి. ఈ పథకం మొదటి దశ చివర్లో కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ చేసిన పరిశీలన ద్వారా ఆంధ్రప్రదేశ్ లో కేవలం ఒక్క శాతం కన్నా తక్కువ బియ్యం మాత్రమే పంపిణీ అయిందని తేలింది. స్థానిక ప్రభుత్వాల అవినీతి వల్లనే పథకం నీరుగారుతోందని కేంద్రం దృష్టికి వచ్చింది.
అప్పట్లో ''కేంద్రం పేదల కోసం ఉచితంగా అందిస్తున్న బియ్యాన్ని పంపిణీ చేయడంలో కూడా ఇంతటి నిర్యక్ష్యం మంచిది కాద''ని సంబంధిత కేంద్ర మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు కూడా. ఆ తర్వాత అయిదు విడతలుగా ఈ పథకం ద్వారా బియ్యం పంపిణీ జరిగింది.

★ పేదల కూటికి గండి

తాజాగా ఈ పథకాన్ని 2022 సెప్టెంబరు వరకు కేంద్ర ప్రభుత్వం పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే ఆరో విడత పంపిణీకి జగన్ ప్రభుత్వం మోకాలడ్డింది. నాలుగు నెలలుగా ఈ పథకం ద్వారా పంపిణీ కావాల్సిన బియ్యాన్ని నిలిపివేసింది. దాంతో 2.68 కోట్ల మంది పేదలకు రూ.2,051 కోట్ల విలువైన బియ్యం అందకుండా పోయింది. అయితే ప్రజలకు మాత్రం కేంద్రం బియ్యం సరఫరా కాలేదంటూ మభ్5పెట్టింది.
తమది పేదల ప్రభుత్వమంటూ గప్పాలు కొట్టుకునే జగన్ నిజ స్వరూపం ఇదనే ఆరోపణలు విపక్షాల నుంచి సామాన్యుల వరకు వెల్లువెత్తినా వైకాపా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఈ వ్యవహారంపై ఎంపీ జీవీఎల్ నరసింహారావు రాజ్యసభలో తీవ్ర స్థాయిలో అభ్యంతరం వెలిబుచ్చారు.
'' ఇంతవరకు ఈ పథకం అయిదు దశల ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో 89 లక్షల కుటుంబాలకు చెందిన 2.68 కోట్ల పేదలకు ప్రయోజనం కలిగింది. దాదాపు 25 లక్షల టన్నుల బియ్యం పంపిణీ జరిగింది. ఇందుకు సంబంధించి రూ.5,500 కోట్ల సబ్సిడీ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి విడుదల చేసింది కూడా. అయినా ఇప్పుడు వైకాపా ప్రభుత్వం ఆరో దశ పంపిణీలో ఇంతవరకు ఒక్క బియ్యం గింజను కూడా పంపిణీ చేయలేదు. పైగా కేంద్రం, ఫుడ్ కార్పొరేషన్లు బియ్యాన్ని సరఫరా చేయలేదంటూ అబద్ధపు ప్రచారం చేస్తోంది. నిజానికి రాష్ట్రం దగ్గర 14 లక్షల టన్నుల బియ్యం నిల్వలు ఉన్నాయి. ఈ పథకాన్ని అమలు చేయడానికి నెలకు 1.2 టన్నుల బియ్యం సరిపోతాయి''
అంటూ కుండ బద్దలు కొట్టారు. పేదలు ఆకలితో అలమటిస్తుంటే, కేంద్రం ఇస్తున్న బియ్యాన్ని పంపిణీ చేయడంలో కూడా వైకాపా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని, దీన్ని వెంటనే నివారించాలని ఆయన కేంద్ర ఆహార మంత్రి పీయూష్ గోయల్‌కు విన్నవించారు. ఈ నేపథ్యంలో అన్నయోజన పథకం కింద బియ్యం సరఫరా వెంటనే చేయాలని, లేకపోతే రాష్ట్రంలో ధాన్యం సేకరణనే నిలిపి వేస్తామని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ హెచ్చరించారు. దాంతో రాష్ట్రంలో వరి సాగు చేసే రైతులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. కేంద్రం ధాన్యం సేకరణ నిలిపివేస్తే ఆ ప్రభావం లక్షలాది మంది రైతులపై పడుతుంది. వాళ్లంతా ధాన్యం అమ్ముడుకాక తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడతాయి. కేంద్రం సేకరించకపోతే మిల్లర్లు ధరను తగ్గించేస్తారు. ఖరీఫ్ సాగు మొదలవుతున్న నేపథ్యంలో కేంద్రమంత్రి ప్రకటన రైతుల్లో కలవరం కలిగిస్తోంది.
అంటే జగన్ ప్రభుత్వం నిర్ణయం వల్ల అటు పేదల నోటి దగ్గర ముద్ద దూరమవడంతో పాటు, ఇటు అన్నదాతలకు కూడా ఆవేదన కలుగుతోందన్నమాట.

★ వైకాపా ప్రభుత్వం వింత మెలిక

కేంద్రం అందించే బియ్యాన్ని పంపిణీ చేయడానికి కూడా అభ్యంతరం ఏమిటనే విషయాన్నిలోతుగా విశ్లేషిస్తే జగన్ ప్రభుత్వం కక్కుర్తి వ్యవహారం అర్థమవుతుంది. పేదల ప్రయోజనాన్ని కూడా పట్టించుకోకుండా ఎలా నీచ రాజకీయాలు ప్రదర్శిస్తోందో తెలుస్తుంది. ఎలాగో తెలియాలంటే అసలు రేషన్ కార్డుల ద్వారా జరిగే పౌర సరఫరాల తీరుతెన్నులు అర్థం చేసుకోవాలి. దేశంలో ఆహార పౌర సరఫరాల విధానాన్ని బట్టి మూడు రకాల రేషన్ కార్డులు ఉంటాయి. బిలో పావర్టీ లైన్, ఎబౌ పావర్టీ లైన్, అంత్యోదయ అన్నయోజన విధానాల ద్వారా రేషన్ కార్డులను పంపిణీ చేస్తారు. జాతీయ ఆహార భద్రత చట్టం (2013) నిబంధనల ప్రకారం కొన్ని కార్డుల లబ్దిదారులను రాష్ట్ర ప్రభుత్వాలు తమ సొంత విధానాల ద్వారా గుర్తించవచ్చు. అయితే అన్నయోజన, నిరుపేదలకు సంబంధించిన రేషన్ కార్డుల లబ్ధి దారులను కేంద్రం సూచించే నియమ, నిబంధనలను అనుసరించి గుర్తించాల్సి ఉంటుంది. అలా ఆంధ్రప్రదేశ్ లో మొత్తం 1.45 కోట్ల రేషన్ కార్డులు ఉన్నాయి. వీటిలో జాతీయ ఆహార భద్రతా చట్టం కింద కేంద్రం రాయితీపై నిత్యావసరాలను ఇచ్చే కార్డులు 61 శాతం వరకు ఉన్నాయి. వీటి ద్వారా చౌక ధరలకు అందించే సరుకులకు సంబంధించిన సబ్సిడీని కేంద్రమే భరిస్తుంది. మిగిలిన కార్డుల ద్వారా అందించే సరుకులకు సంబంధించిన రాయితీ భారాన్ని రాష్ట్రాలే భరించాలి. ఆంధ్రాలో 88.75 లక్షల కార్డులకు సంబంధించిన 2.68 కోట్ల మంది పేదలు జాతీయ ఆహార భద్రత చట్టం పరిధిలోకి వస్తారు. రాష్ట్రం గుర్తించిన 56.71 లక్షల కార్డుల పరిధిలో 1.57 కోట్ల మంది ఉన్నారు. వీళ్లకి బియ్యం సరఫరా చేయాలంటే నెలకు రూ. 270 కోట్ల భారం భరించాల్సి ఉంటుంది. కేంద్రం అన్నయోజన పథకం ఆరో దశలో ఆరు నెలలకు రూ. 1,620 కోట్ల రూపాయలు జగన్ ప్రభుత్వం మోయాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని కార్డులనూ జాతీయ ఆహార భద్రత చట్టం కిందకు తీసుకోవాలని జగన్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఇది ఖరారు కాకపోవడంతో కేవలం రాయితీ భారాన్ని తప్పించుకోవాలనే కక్కుర్తితో మొత్తం పథకానికే గండి కొట్టడానికి ప్రభుత్వం సిద్ధపడింది. ఇందువల్ల పేదలు బియ్యం అందుకోలేకపోయారు సరికదా, రేషన్ డీలర్లు ఆరునెలల్లో దాదాపు రూ. 180 కోట్ల కమిషన్‌ను కూడా కోల్పోయారు.
ఇలా రాయితీ సొమ్మును మిగుల్చుకోవడం కోసం జగన్ ప్రభుత్వం పేదలను, రైతులను, డీలర్లను సైతం ఆవేదనకు గురి చేస్తోంది. తమది పేదల ప్రభుత్వమంటూ పదే పదే చెప్పుకునే జగన్ వాస్తవంలో పేదల ప్రయోజనానికే గండి కొట్టడాన్ని ఇప్పుడు సామాన్యులు సైతం జీర్ణించుకోలేకపోతున్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 28 జూలై 2022



ధ్యాన గురువు శ్రీ సుభాష్ పత్రిజీ ఆత్మకు శాంతి చేకూరాలి –శ్రీ పవన్ కళ్యాణ్



శతఘ్ని న్యూస్: పిరమిడ్ ధ్యాన ప్రక్రియ గురువు శ్రీ సుభాష్ పత్రిజీ శివైక్యమ్ చెందటం ధ్యాన అభ్యాసకులను ఎంతో వేదనకు లోను చేసింది. ధ్యానం విలువను, అవసరాన్ని అందరికీ చేర్చడంలో గురువుగా ఆయన తన వంతు బాధ్యతను పరిపూర్ణంగా నిర్వర్తించారు.
నేను చిత్ర పరిశ్రమలోకి రాక ముందు శ్రీ సుభాష్ పత్రిజీతో ధ్యానం, సంబంధిత అంశాలపై సంభాషించి, కొన్ని విషయాలు తెలుసుకోవడం జరిగింది. శివైక్యమ్ చెందిన శ్రీ పత్రిజీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబ సభ్యులకు, ఆయన శిష్య బృందానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను అని పవన్ కళ్యాణ్ గారు తెలిపారు.

జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గం జనసేన క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపిణీ కార్యక్రమం

శతఘ్ని న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆశయాల కోసం, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమురి శంకర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర నాయకులు రామ్ తల్లూరి పిలుపు మేరకు బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా, నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్న సభ్యులకు కిట్ల పంపిణీ కార్యక్రమం జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర యూత్ వింగ్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ ఎం.డి మహబూబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర యూత్ వింగ్ అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ.. గద్వాల్ జిల్లా, నియోజకవర్గంలో క్రియాశీలక సభ్యత్వం నమోదు చేసుకున్న ప్రతి ఒక్క సభ్యునికి, సభ్యత్వాలు నమోదు చేయించిన ప్రతి ఒక్క కో–ఆర్డినేటర్స్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు..
అదే విధంగా గద్వాల జిల్లాలో పార్టీ బలోపితం కోసం, కార్యకర్తలు బలంగా ముందుకు రావాలి ఎందుకంటే అందరి పార్టీల నాయకులు కార్యకర్తలను వారి రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారు. ఒక్క జనసేన పార్టీ మాత్రమే కార్యకర్తల యోగక్షేమాలు చూస్తుంది. అలాంటిదే మన ఈ క్రియాశీలకసభ్యత్వం అని అన్నారు.
తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పక్షాన, యువత పక్షాన, అన్నింటిలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది. దీన్ని ఎదురుకోవడానికి ప్రతి ఒక్క జనసైనికుడు ఒక్కో పవన్ కళ్యాణ్ గారిలా సమాజశ్రేయస్సు కోసం పిడికిలి బిగించి, కదం కదలాలి అని ధైర్యాన్ని ఇచ్చారు.
మరియు తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదట జనసేన పార్టీ నుంచి, "జనంలోకి జనసేన అనే పేరుతో పల్లె పల్లె ఎగరాలి పవనన్న జెండా అనే పదంతో నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో పాదయాత్ర చేయడం జరుగుతుంది దానికి మీ అందరి ఆశీస్సులు కావాలి అని కోరారు.
అదేవిధంగా గద్వాల్ గడ్డ మీద మహబూబ్ ఆధ్వర్యంలో జనసేన జెండా బలంగా ఎగరాలి.. తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ గెలుపు ప్రస్థానం మన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచే మొదలుకావాలి. కచ్చితంగా మొదలుఅవుతుంది. భవిష్యత్తులో తెలంగాణ గడ్డ మీద మన జనసేన జెండా రేప,,రేప,,రెప,,రెపలాడుతూ ఎగరాలి అని జనసైనికుల్లో జోష్ నింపారు.
ఈ యొక్క కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు బైరపోగు సాంబశివుడు, జనసేన పార్టీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యూత్ వింగ్ ఉపాధ్యక్షులు ఎమ్ రెడ్డి రాకేష్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు కోడిగంటి సాయి, సూర్య, ఎడ్ల శివ, గద్వాల్ జిల్లా నాయకులు, జగదీష్, వెంకటేశ్, శవ, సిద్దు, మొయిన్, యుగేందర్, శేకర్, తిరుమల్, అంజి, జానీ, పల్లేష్, రాజు, ప్రేమ్, సంతోష్, మరియు జిల్లా జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..!

తూరంగి మహాలక్ష్మి నగర్ లో పర్యటించిన పంతం నానాజీ

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ మండలం, తూరంగి మహాలక్ష్మి నగర్ లో పర్యటించిన జనసేన పార్టీ పీఏసీ సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీకి స్థానిక మహిళలు ఆ ప్రాంతంలో డ్రైనేజీ లు సరిగా లేవని, పారిశుద్యం నిర్వహణ చాలా దారుణంగా ఉందని పంచాయతీ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని. త్రాగునిటీ సమస్య ఉందని, పందుల బెడద ఎక్కువగా ఉందని తెలిపారు... త్వరలో అధికారులకు ఈ సమస్యలపై వినతిపత్రం ఇద్దామని లేని పక్షం లో నిరసన తెలిపుదామని మరియు ఏదైనా స్వచ్ఛంద సంస్థ ద్వారా మీ సమస్యలకి కొంత సమయం తీసుకుని పరిష్కారము చూపిస్తామని తెలిపారు.

సేవ్ ధర్మవరం కార్యక్రమం – 16 వ రోజు

శతఘ్ని న్యూస్: ధర్మవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో సేవ్ ధర్మవరం 16 వ రోజు కార్యక్రమంలో బాగంగా.. 7 వ వార్డ్ కేశవ నగర్ లో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఛిలకం మధుసుధన్ రెడ్డి పర్యటించి.. ప్రజల కష్టాలను తెలుసుకొని తప్పకుండా జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 28 జూలై 2022

నేతన్నల సమస్యల పరిష్కార దిశగా ఉమ్మడి కర్నూల్ లో జనసేన పర్యటన

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మరియు జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు.. చేనేత కళాకారుల సమస్యలు పరిష్కారం దిశగా రాజకీయ చైతన్యం కొరకు మరియు చేనేత వర్గాల్లో జనసేన పార్టీ సిద్ధాంతాలను బలంగా తీసుకువెళ్లడానికి బుధవారం ఉమ్మడి కర్నూల్ జిల్లాలో పర్యటించడం జరిగింది. ఈ పర్యటనలోభాగంగా కోడుమూరు పట్టణం చేనేత కాలనీలో చేనేతల గృహాలకు స్వయంగా వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు

ఈ సందర్భంగా చేనేతల సమస్యలు వారి మాటల్లో------

మానవాళి మనుగడకు వస్త్రం నేసిచ్చిన నేతన్న నేడు దీనస్థితిలో ఉన్నాడు. ఒకప్పుడు కుటుంబం మొత్తం నేతనేసే పరిస్థితి ఉంటే నేడు పనికి తగిన ఆదాయం లేకపోవడం వలన బిడ్డలను చేనేత రంగం వైపు నడిపించలేని పరిస్థితి ఏర్పడింది. కుటుంబంలోని నలుగురు వ్యక్తులు కలిసి ఒక చీరను నేయాలి అంటే 7 రోజుల నుండి 10 రోజులు పడుతున్నప్పటికీ దాని ద్వారా వచ్చే ఆదాయం కేవలం 2000 రూపాయలు నుండి 3000 రూపాయలు మాత్రమే. కుటుంబంలోని నలుగురు వ్యక్తులు నెల మొత్తం కష్టపడి నేత నేస్తి వచ్చే ఆదాయం సరాసరి 5000 నుండి 6000 మాత్రమే. చాలీచాలని ఆదాయంతో కుటుంబాన్ని పోషించలేక బిడ్డలను చదివించలేక వారి చదువులకు మరియు పిల్లలకు వివాహాలకు వడ్డీలకు అప్పులు తెచ్చి ఆ అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న నేతన్నలు ఎందరో ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడటం నిజంగా ప్రభుత్వాల వైఫల్యాలకు నిదర్శనమని తెలియజేశారు. పెరుగుతున్న నూలు, పట్టు రేట్ల వలన కష్టానికి తగిన కూలీ రావట్లేదని ఆవేదన చెందుతున్నట్లు తెలిపారు.

నేతన్న నేస్తం పథకం కూడా ఒక కుటుంబంలో నలుగురు నేత నేసే వ్యక్తులు ఉంటే కేవలం ఒక్కరికే ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సొసైటీల ద్వారా పని కల్పించి గిట్టుబాటు కూలీ ఇస్తే బాగుంటుంది అని కొంతమంది కోరారు.ప్రభుత్వం అంత్యోదయ కార్డులు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం చేనేత కళాకారులకు సబ్సిడీతో ముడి సరుకును అందించి అలాగే వారు వేసిన వస్త్రాన్ని వారే మార్కెట్లో అమ్ముకునే సహకారాన్ని అందించగలిగితే కష్టాలు, కన్నీళ్ల నుండి మరియు దళారుల నుండి చేనేత కళాకారులను బ్రతికించి చేనేత కళ్ళను వందేళ్లపాటు సజీవంగా ఉంచగలిగిన వారవుతారు లేకపోతే నేడు నేతన్నల పరిస్థితి ఎలా ఉందంటే "రాత్రి చనిపోతే దీపం లేదు పగలు చనిపోతే కూడు లేదు" అనే పరిస్థితులు నేతన్నలు దయనీయమైన స్థితిలో బతుకుతున్నారు. ఈ సందర్భంగా చేనేత కళ బ్రతికి చేనేత కళాకారుల జీవన స్థితిగతులు మెరుగుపడాలంటే ప్రతి చేనేత కుటుంబానికి 3 మూడు సెంట్లు స్థలం కేటాయించి మరియు షెడ్డు కట్టుకోవడానికి సహాయం అందించి దానితోపాటు ముడి సరుకు సబ్సిడీ ద్వారా అందించి నేతన్న నేసిన వస్త్రాన్ని వారే మార్కెట్లో తగిన ధరకు అమ్ముకునేలా సహకారం కోరారు. కోడుమూరు నియోజకవర్గాలలో చేనేత కళాకారులనుండికర్రె సరస్వతి, మధు, భాస్కర్ తదితర కళాకారుల కుటుంబాలు జనసేన పార్టీలో చేరడం జరిగింది. చిల్లపల్లి శ్రీనివాసరావు పార్టీ కండువా గుప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బేతపూడి విజయ శేఖర్, పార్టీ రాష్ట్ర చేనేత వికాస విభాగం ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, చేనేత వికాస విభాగం ప్రధాన కార్యదర్శి పర్వతం మధు, రాష్ట్ర చేనేత వికాస విభాగం కార్యదర్శులు జంజనం సాంబశివరావు, పార్టీ మంగళగిరి–తాడేపల్లి మున్సిపల్ కోఆర్డినేటర్ వెంకటమారుతి రావు, చిల్లపల్లి యూత్ అధ్యక్షులు షేక్ వజీర్ భాష మరియు పార్టీ నాయకులు మరియు చేనేత కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్య నిర్వహణ కమిటీ సభ్యులు యడ్లపల్లి విశ్వ, కర్నూలు జిల్లా కార్య నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీనివాసులు గౌడ్, ఎం. షాలు భాష. కోడుమూరు నియోజకవర్గ నాయకులు ఆకెపోగు రాంబాబు, సి.లక్ష్మన్న, కె. కృష్ణ బాబు, ఎల్లప్ప, రాజు, గిరీష్, విజయ్ కుమార్, బాలు, విజయ్, గోపి, మధు, భాస్కర్, మాసుం, నాగరాజు వినయ్, కర్నూలు జిల్లా నాయకులు బి మంజునాథ్, బి సుధాకర్, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొనడం జరిగింది.

జనసేనాని జన్మదిన వేడుకల ఏర్పాట్లలో బాగంగా ఎచ్చెర్ల జనసేన సమావేశం

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం జనసేన పార్టీ కేంద్రకార్యాలయంలో నిర్వహించినటువంటి నాయకులు, జనసైనికులు సమావేశంలో ముఖ్యంగా రాబోవు సెప్టెంబర్2 వ తేదీన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ప్రతీ గ్రామంలో ఉన్న జనసైనికులకు, అభిమానులకు నాయకులకు ఈ జన్మదిన వేడుకలు నుండే ప్రతీ గ్రామంలో పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేయాలని, కొన్ని అంశాలను నియోజకవర్గ నాయకులు కాంతిశ్రీ తెలిపారు.... అవి

ప్రతీ గ్రామంలో జనసేనపార్టీ జండా ఆవిష్కరణ జరగాలి.

గ్రామాల్లో ప్రజలు జనసేనపార్టీలో చేరికలు ఉండే విధంగా చెయ్యాలి

ఫ్లెక్సీలు కట్టేటపుడు సినిమాల్లో ఫొటోలు కాకుండా రాజకీయ ఫొటోలు వెయ్యాలి,

జనసేనపార్టీ సిద్ధాంతాలు.., !! షణ్ముఖహ్యూహం, మేనిఫెస్టో...!! కౌలు రైతులకు30 కోట్లు..!! గాజుగ్లాస్, ఇతర సేవా కార్యక్రమాలు వంటివి ఫ్లెక్సీల్లో ప్రాధాన్యత ఇవ్వాలి...

అలాగే మిగతా కార్యక్రమాలు నిర్వహించే వారు ముందుగా తెలియజేయాలని కోరారు. ఇప్పటికే నియోజకవర్గంలో పార్టీ బలోపేతంలో భాగంగా కేంద్రం పెట్టిన ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం ప్రతీ గ్రామంలో పేదవారికి గుర్తించి వారికి గ్యాస్ అందిస్తున్న జనసైనికులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు కూడా వారి సలహాలు సూచనలు తెలియజేసారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

గురువారం, 28 జూలై 2022



కలాం సేవలను కొనియాడిన గుంటూరు జనసేన

శతఘ్ని న్యూస్: గుంటూరు, అతి సామాన్య కుటుంబంలో జన్మించి అకుంఠిత దీక్షతో అత్యంత క్రమశిక్షణతో ప్రపంచ అంతరిక్ష రంగంలోనే భారతదేశానికి ఓ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచిన మహనీయుడు, కారణజన్ముడు మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం అని జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా పార్టీ జిల్లా కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... అబ్దుల్ కలాం జీవితంలోని ప్రతీ అంశం ఆదర్శనీయమని, నేటి యువత ఆయన జీవిత సారాన్ని ప్రామాణికంగా తీసుకొని తమ తమ రంగంలో విజయాలను సాధించాలని కోరారు. అబ్దుల్ కలాం మహా జ్ఞాన సంపన్నుడని అతని మేధస్సు మొత్తం దేశాభివృద్ధికి, దేశ రక్షణకే వినియోగించాడని కొనియాడారు. యువకులకు, విద్యార్థులకు తన జ్ఞానాన్ని ప్రసాదిస్తూ ఆ క్రమంలోనే స్వర్గస్థులు అయిన అబ్దుల్ కలాం జీవితం చరితార్థమైనదని గాదె వెంకటేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో దళిత నాయకులు కొర్రపాటి నాగేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, జిల్లా ప్రధాన కార్యదర్శి నారదాసు ప్రసాద్, నగర కార్యదర్శి తన్నీరు గంగరాజు, లక్ష్మీశెట్టి నాని, షర్ఫుద్దీన్, వడ్డె సుబ్బారావు, కొలా అంజి, శిఖా బాలు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితునికి మనోధైర్యాన్నిచ్చిన లోళ్ళ రాజేష్

శతఘ్ని న్యూస్: ఇచ్ఛాపురం నియోజకవర్గం, కంచిలి మండలం మధుపురం గ్రామానికి చెందిన డోక్కరి బైరాగి అనే వ్యక్తి ఇల్లు అగ్నిప్రమాదంలో కాలిపోవడంతో అతను ఇబ్బందిలో ఉన్నాడని తెలుసికొని ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేన నాయకులు లోళ్ళ రాజేష్ 3000 రూపాయలు, బియ్యం పాకెట్ మరియు నిత్యావసర సరుకుల అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైకులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపు ఏర్పాటుకు అంగీకరించిన డాక్టర్ శ్రీధర్ పిల్లా

శతఘ్ని న్యూస్: డాక్టర్ శ్రీధర్ పిల్లా ఆధ్వర్యంలో పిఠాపురం నియోజకవర్గ విరవాడ గ్రామంలో జన సైనికులతో ది. 31-07-2022 న ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నారు, దీన్ని తెలుసుకున్న ఎండపల్లి జనసైనికులు తమ ఊరు రావాల్సిందిగా కోరడంజరిగింది, జన సైనికుల కోరిక మేరకు ఎండపల్లి వెళ్లడం జరిగింది. దానిలో భాగంగా తమ ఊరిలో కూడా మెడికల్ క్యాంపు పెట్టాలని జనసైనికులు కోరడంజరిగింది, అయితే దీనికి డాక్టర్ శ్రీధర్ వచ్చేనెల మొదటి వారంలో పెడతానని హామీ ఇచ్చారు. దీనిలో శివ శంకర్ పిల్లా, గంజి గోవింద్, గొందిరెడ్డి అనిల్, సోమిరెడ్డి సాయి, పి.సూర్యనారాయణ. ఎస్. కొండబాబు, జి. రామస్వామి ఎం. సాయి, కే నూకరాజు స్కే. బషీర్, సోమిరెడ్డి నాగబాబు, గొంతకూరి అర్జున్, ఎన్. వాసు, ఎం. జగదీష్, జి. దుర్గాప్రసాద్, ఎస్. దుర్గ. తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యకర్త వినోద్ కు అండగా జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: పిఠాపురం టౌన్, స్థానిక అగ్రహారంలో గంట వినోద్(బాబి) ఒక నిస్వార్థ జనసేన కార్యకర్త బలంగా పార్టీని సపోర్ట్ చేసేవాడు. ఇప్పుడు బలహీనుడు అయ్యాడు, అతని రెండు కిడ్నీలు పాడు అయ్యాయి. అతను చికిత్స చేయించుకోవడానికి ఇబ్బందులు పడుతుండగా.. జనసైనికులు మైనబతుల చిన్న మరియు అల్లం కిషోర్ లు చెల్లుబోయిన సతీష్ దృష్టికి తీసుకుని వచ్చారు. అయితే ఆయన బాలిపల్లి అనిల్ మరియు పల్నాటి మధు సహకారంతో పలువురు జనసేన నాయకులను, కార్యకర్తలను సంప్రదించి సహాయం కోరగా పిల్లా శ్రీధర్(డాక్టర్) స్వయానా గంట బాబినీ కలిసి ధైర్యం చెబుతూ తన వంతు 50000(యాభై వేల రూపాయలు) సహాయమును ప్రకటించారు. చెల్లుబోయిన సతీష్ మరియు అతని స్నేహితుడు గుండు జగదీష్ కలిపి 25000 ఇవ్వడానికి సిద్ధం అయ్యారు. ఇంకా చాలా మంది నాయకులు కార్యకర్తలు జనసేన తరుపున సహాయం చెయ్యడానికి సుముఖత చూపించారు.

వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ముల్కలపల్లి యూత్ జనసేన

శతఘ్ని న్యూస్: ముల్కలపల్లిలో బుధవారం వరద బాధితులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో కాయకూరలు మరియు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

గురువారం, 28 జూలై 2022



పవనన్న చేనేత బాట-చీరాల నియోజకవర్గం 33వ రోజు

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో, రాష్ట్ర చేనేత వికాస విభాగ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు సూచనలతో "పవనన్న చేనేత బాట-చీరాల నియోజకవర్గం" 33వ రోజు బుధవారం పర్యటన వేటపాలెం మండలం, దేశాయి పేట పంచాయతీ పరిధిలో రామా నగర్ కాలనీలో కర్ణ కిరణ్ తేజ్ అధ్వర్యంలో పూర్తయ్యింది. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పసుపులేటి సాయి(పందిళ్ళపల్లి) పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా చేనేత కార్మికుడు బొడ్డు శంకరయ్య మాట్లాడుతూ హ్యాండ్లుమ్ రంగానికి చెందిన 21 రకాలలో (జి.ఓ పరంగా ఇచ్చిన) పవర్లుమ్(పవర్ లూమ్) వాళ్ళు 11 రకాలు అనధికారకంగా యంత్రాల మీద నేయిస్తు చేనేత రంగ కార్మికులు కుదేలు అయ్యేటట్లు చేస్తున్నారు అని అభిప్రాయ పడినారు. దీని మీద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించే విధంగా జనసేన పార్టీ ప్రయత్నం చేస్తుంది అని చెప్పడం జరిగింది.

బాలికపై అత్యాచార ఘటనను తీవ్రంగా ఖండించిన జనసేన పార్టీ

శతఘ్ని న్యూస్: నిర్మల్ జిల్లా, కుబీర్ మండలం, నిగ్వా గ్రామంలో మంగళవారం పట్ట పగలే 60 సంవత్సరాల వృద్ధుడు అదే గ్రామానికి చెందిన 10 సంవత్సరాల బాలికకు మాయమాటలు చెప్పి లొంగదిసుకొని అత్యాచారానికి పాల్పడ్డాడు. పేద మధ్య తరగతి కుటుంబానికి చెందిన అభం శుభం తెలియని ఆ బాలిక తల్లితో జరిగిన విషయాన్ని చెప్పడంతో గ్రామస్థులతో కలిసి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కాని పోలీసులు స్పందించక పోవడంతో గ్రామస్థులంతా ఏకమై న్యాయం జరిగే వరకు కదిలేది లేదని అక్కడే కూర్చున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకెట మహేష్ బాబు అక్కడికి చేరుకొని బాధితురాలి తల్లితో జరిగిన విషయాన్ని తెలుసుకొని తీవ్రంగా ఖండించారు. వెంటనే నిందుతుడిని చట్టం ప్రకారం ఫోక్స్, అట్రాసిటీ కేసులను నమోదు చేయాలని, అదేవిధంగా భాదిత కుటుంబానికి 25లక్షల రూపాయలు, 3 ఎకరాల భూమి, డబుల్ బెడ్రూం సౌకర్యం కల్పించి.. పోలీస్ కస్టడీలో నుండి విడిపించి ఆ బాలికకు మెరుగైన వైద్యం అందించాలని.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ యంత్రాంగం షీ టీమ్స్ లను అప్రమత్తం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

ఘనంగా దేవిరెడ్డి మహేష్ పుట్టినరోజు వేడుకలు

శతఘ్ని న్యూస్: వేమూరు జనసేన నాయకుడు దేవిరెడ్డి మహేష్ పుట్టినరోజు సందర్భంగా వేడుకలు జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించదం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రవికాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ బేగ్, జిల్లా కార్యదర్శులు సోమరౌతు అనురాధ, కమ్మెల శ్రీనివాస్, వేమూరు మండల అధ్యక్షులు రాజేష్, చావలి ఎంపీటీసీ గాజుల నగేష్, పవన్, శివరామకృష్ణ, నీలం రాము, కూరేటి శ్రీనివాస్, రమేష్, రాజశేఖర్, దేవిరెడ్డి యశ్వంత్, సాయి బాలాజీ, మణిదీప్, నాగసురేష్, భాస్కర్, మరియు జనసైనికులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పిచికారీ చేసిన రాపాక రమేష్ బాబు

శతఘ్ని న్యూస్: చింతలమోరి పంచాయితీ పరిధిలో అన్ని ప్రాంతాలలో వర్షాల కారణంగా నీరు నిలిచి ఆపరిశుభ్రంగా మారి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామం మొత్తం బ్లీచింగ్ జల్లే కార్యక్రమం బుధవారం సర్పంచ్ డాక్టర్ రమేష్ బాబు ప్రారంభించిచారు.

గ్రామంలో పంచాయతీ సిబ్బంది ఏ విధంగా బ్లీచింగ్ జల్లాలో గ్రామ సర్పంచ్ డాక్టర్ రాపాక రమేష్ బాబు స్వయంగా తానే బ్లీచింగ్ జల్లి చూపించి.. దోమల పట్ల, విష జ్వరాల పట్ల ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలో గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు ఓగురి మనోహర్, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రాపాక చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాదాసు ప్రకాష్ బాబు కుటుంబానికి యడ్లపల్లి రామ్ సుధీర్ పరామర్శ

*పార్టీ తరఫున రూ. 10 వేల ఆర్థిక సాయం
*ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రకాష్ బాబు

శతఘ్ని న్యూస్: పెడన నియోజకవర్గం, గూడూరు మండలం, కంకటావ గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త మాదాసు ప్రకాష్ బాబు ఈ నెల 14వ తేదీన శారదాయపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ప్రకాష్ బాబు కాలు, చెయ్యి, తలకు బలమైన గాయాలు కావడంతో పిన్నమనేని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. స్థానిక జనసేన శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు యడ్లపల్లి రామ్ సుధీర్ బుధవారం ప్రకాష్ బాబు కుటుంబాన్ని పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. జనసేన పార్టీ తరఫున తనవంతుగా రూ. 10 వేల ఆర్థిక సాయం అందచేశారు. ఎలాంటి అవసరం ఉన్నా జనసేన పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు, జనసైనికులు కోలపల్లి శ్రీకాంత్, అంకాలు, సింగంశెట్టి అనిల్ కుమార్, షేక్ మున్నా, కొఠారి మల్లిబాబు, యదంరెడ్డి అంజిబాబు, గడ్డిగోపుల నాగ, బాకీ నాని, పవన్ తదితరులు పాల్గొన్నారు.

హట్టా గూడా గ్రామంలో జనసేన బృందం పర్యటన..

శతఘ్ని న్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకు నియోజకవర్గం, అరకు మండల పరిధిలోగల మాడగడ పంచాయతీ, హట్టా గూడా గ్రామంలో బుధవారం ఆ..యా.. గ్రామాలలో జనసేన బృందం పర్యటించారు. ముందుగా ఇంటింటికి జనసేన మాటలు సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లారు. గ్రామంలో దీర్ఘకాలం నుంచి వ్యాధితో బాధపడుతున్న బాధితురాలు అప్పలమ్మ ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. అనంతరం గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి విద్యార్థినీ విద్యార్థులతో సమావేశమై.. మీరందరూ బాగా చదువుకొని ఉన్నతస్థాయిలో ఎదిగేలా ఇప్పటినుండి బాగా చదువుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు గతం లక్ష్మణరావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

వి.ఆర్.ఏ ల నిరవధిక సమ్మెకు జనసేన మద్దతు

శతఘ్ని న్యూస్: రామగుండం: జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర యువజన కార్యదర్శి మూల హరీష్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ యువజన అధ్యక్షులు రావుల మధు, పెద్దపల్లి పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ రావుల సాయి కృష్ణ సూచనల మేరకు వి.ఆర్.ఏ లు చేస్తున్న సమ్మెకు పూర్తి మద్దతు తెలిపిన జనసేన రామగుండం మండల నాయకులు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ కార్యదర్శి గోపి కృష్ణ మరియు రామగుండం మండల యువజన అధ్యక్షులు రంజిత్ మాట్లాడుతూ.. తెలంగాణ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా వి.ఆర్.ఏ లకీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అర్హత కలిగిన వి.ఆర్.ఏ లకు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. శాసనసభ సాక్షిగా ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే జనసేన తరపున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. వి.ఆర్.ఏ లకు న్యాయం జరిగే వరకు వారికి అండగా ఉంటామని జనసేన నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన మండల యువజన ఉపాధ్యక్షులు తిరుపతి, రాజశేఖర్, రవికాంత్ మండలం యువజన ఆర్గనైసింగ్ కార్యదర్శి శశాంక్, మండల యువజన కార్యదర్శి లోకేష్ మరియు ఎక్జిక్యూటివ్ మెంబెర్స్ తిప్పరపు సురేష్, ఆశ్విత్ పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 28 జూలై 2022

గొల్లాది గ్రామంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని.. జనసేన నిరాహార దీక్ష

శతఘ్ని న్యూస్: బొబ్బిలి నియోజకవర్గం, బాడంగి మండలం, గొల్లాది గ్రామంలో తక్షణమే బ్రిడ్జి నిర్మించాలని జనసేన పార్టీ నిరాహార దీక్ష చేయడం జరిగింది.
నియోజకవర్గ ఇన్చార్జి గిరాడ అప్పలస్వామి మాట్లాడుతూ గత వారం రోజులుగా బ్రిడ్జి నిర్మాణం కొరకు అన్ని మీడియాల్లో వెల్లడిస్తూ తక్షణమే ఈ బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరడం జరిగింది.. ఈ నదిపై బ్రిడ్జి లేకపోవడం వల్ల 12 గ్రామాల ప్రజలు పెద్దవాళ్లు, స్కూల్ కి వెళ్లే పిల్లలు, పనులకు వెళ్లే కూలీలు, పొలానికి వెళ్ళే రైతులు, చాలా ఇబ్బందులు పడుతున్నారు...ఈ బ్రిడ్జి నిర్మాణం కొరకు గతంలో 7,90,000,00 కోట్ల రూపాయలుఆమోదించారు. గత ప్రభుత్వ ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా నిర్లక్ష్యం వహించారు. ఈ సారి ఈ వైస్సార్సీపీ ప్రభుత్వం అయినా సరే తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరడం జరిగింది.
నియోజకవర్గం నాయకులు గంగాధర్ మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే గారు గొల్లాది గ్రామంలో మీరు నిర్మించబోయే గడపగడపకు ప్రోగామ్ లో గ్రామ ప్రజలు నిలదీయడానికి రెడీగా ఉన్నారు.. గతంలో జగన్మోహన్ రెడ్డి గారు బాడంగిలో పాదయాత్ర చేస్తున్నప్పుడు గొల్లది బ్రిడ్జి నిర్మాణం తప్పకుండా నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మూడుసంవత్సరాలు గడిచినా ఇంకా దానిమీద చలనం లేదు.. కావున తక్షణమే బ్రిడ్జి నిర్మాణం చేయాలని.. మీ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేర్చుకోవాలని మీకు గుర్తు చేస్తూ మా జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేయడం జరిగిందని తెలియజేసారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సంచనా గంగాధర్, దివ్య, లంక రమేష్, అడబాల నాగు, బుడి రాజా, పల్లెం రాజా, పొట్నూరు జనార్ధన్, పైల హరి, పిట్టల కిరణ్, చంద్రమౌళి, శివ, సత్య జన సైనికులు మరియు వీర మహిళలు పాల్గొనడం జరిగింది.

పెసరపేట గ్రామంలో జనసేన మ్యానిఫెస్టో ప్రజలకు వివరించిన కరిమజ్జి

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం, రణస్థలం మండలం, పెసరపేట గ్రామం బుధవారం ఎచ్చెర్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు మరియు సోసైటి బ్యాంకు మాజీ చైర్మన్ కరిమజ్జి మల్లీశ్వరావు పల్లె పల్లెకు అలుపు ఎరుగని ప్రచారం చేస్తూ.. జనసేన మ్యానిఫెస్టో మరియు సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లి.. ప్రజలకు అర్థమైన రీతుల్లో వివరిస్తున్నారు. పవన్ కళ్యాణ్ గారు గెలిచినట్లయితే సంవత్సరానికి 5గ్యాస్ సిలిండర్ల ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. తెల్లరేషన్ కార్డుదారులకు ఇల్లు కట్టుకోవడానికి ఇసుక ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. వ్యవసాయం చేసిన రైతులకు పెన్షన్ సౌకర్యం కలదు. వృద్ధులకు వృద్ధాశ్రమం నిర్మించడం జరుగుతుంది. పవన్ కళ్యాణ్ గారు ప్రజల పక్షాన నిలబడిన నాయకుడు కాబట్టి అలాంటి నాయకుడుని గెలుపించుకోలసిన బాధ్యత మనపైన ఉంది. అలాగే ప్రతి పల్లెకు ప్రతి గ్రామానికి ప్రతి గడపకి నిత్యం ప్రజల దగ్గరకి వెల్లడం జరుగుతుంది. మేము ప్రతి గడపకు ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరిని కలిసి ప్రజలకు అర్థమైన రీతిలో జనసేన మేనిఫెస్టో వివరించడం జరిగింది.
ఈ కార్యాక్రమంలో రణస్థలం మండలం కృష్ణాపురం పంచాయతీ జనసేన పార్టీ యంపిటీసి అభ్యర్థి పోట్నూరు.లక్ష్మునాయుడు, పున్ననపాలేం జనసేన నాయకులు రామస్వామి నాయుడు హజరైనారు. పవనన్న పల్లెబాట ప్రారంభించి 91వరోజుకు సుదీర్ఘంగా ప్రజల దగ్గరకి వెళ్లి పలు కుటుంబాలను కలిసి మేనిఫెస్టో గురించి వివరంగా చెప్పడం జరిగింది. పవనన్న ప్రజాబాట తాము ప్రారంభించిన ప్రజలనుండి అపూర్వమైన స్పందన లభిస్తోందన్నారు. గత ఎన్నికల సందర్భంగా ఒక్క ఛాన్స్ జగన్ కి ఇచ్చాం అని ఓటేసిన వారెవరూ ఈసారి వైసీపీకి ఓటు వేసేందుకు సిద్ధంగా లేరన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్, చంద్రశేఖర్, మల్లన్న, సీతమ్మ, సరస్వతి, లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

కావలి జనసేన నాయకుడు సిద్ధూను అభినందించిన చలపతి, శ్రీనివాస్

శతఘ్ని న్యూస్: కావలి జనసేన నాయకుడు సిద్ధూ ను కలిసిన గుడ్లూరు జనసేన నాయకుడు అన్నంగి చలపతి మరియు చినపవని నాయకుడు ఇనకొల్లు శ్రీనివాస్. వీరు కావలి పట్టణం సిద్ధూ నివాసం వద్ద ముఖాముఖి పార్టీ కార్యక్రమాల పట్ల చర్చించుకున్నారు. పట్టణంలో ఆయన చేస్తున్న పవనన్న అన్నదాన కార్యక్రమం, యువతకు భరోసా ఇస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు ఆయనకు అభినందనలు తెలిపారు. త్వరలో కందుకూరు నియోజకవర్గం లింగసముద్రం మండలంలోని చినపవని గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయం, జెండా ఆవిష్కరణ కార్యక్రమంనకు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా సిద్ధూ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్క జనసైనికుడు పవన్ కల్యాణ్ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్ళి, పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరడమైనది.

బోరింగ్ ఏర్పాటుకు కృషిచేసిన జనసేన నరేంద్ర

శతఘ్ని న్యూస్: పాత గోపాలపట్నం, 91వ వార్డ్, ఎస్సీ కాలనీలో చాలా రోజులు క్రితం బోరింగ్ ని ఎవరికి చెప్పకుండా అమానుషంగా మున్సిపాలిటీ వారు తీసుకువెళ్లడంతో అక్కడ ప్రజలు నీటికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పెద్దలు అందరికి చెప్పిన ఎవరు పట్టించుకోకపోవడంతో.. స్థానికంగా అక్కడ నివసిస్తున్న అప్పలరాజు మరియు మహిళలు జనసేన నరేంద్రకి విషయం చెప్పడం జరిగింది... వెంటనే నరేంద్ర స్పందించి సచివాలయం సిబ్బందితో, మున్సిపాలిటీ సిబ్బందితో మాట్లాడి అక్కడ వెంటనే బోరింగ్ వచ్చేలా ఏర్పాటు చేసినందుకు జనసేనకు మరియు నరేంద్ర కి అక్కడి ప్రజలు వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుకున్నారు.

వైసీపీ ప్రభుత్వంపై.. జగన్మోహన్ రెడ్డి పరిపాలనపై తీవ్రంగా మండిపడిన జయరాం రెడ్డి

శతఘ్ని న్యూస్: అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు లాయర్ జయరాం రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు పశువుల్ని మెప్పించే పరిపాలన అందించగలడు గాని... ప్రజలు మెచ్చే పాలన ఇవ్వలేడు అని కోనసీమ జిల్లా వరద ముంపు ప్రాంత పర్యటన ద్వారా రాష్ట్ర ప్రజలకు స్పష్టంగా అర్థమైంది.
విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ గారు ఉపాధ్యాయుల పైన దురుద్దేశంతో చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఎన్నికల ముందు ప్రభుత్వ ఉద్యోగులకు చేతకాని హామీలు ఇచ్చి, నెరవేర్చలేక ప్రభుత్వ ఉద్యోగులను మరియు ముఖ్యంగా ఉపాధ్యాయులను తమ చెప్పు చేతుల్లో పెట్టుకోవాలని దురుద్దేశంతో.... అవినీతి యాప్ రూపొందించి 14400 కాల్ సెంటర్ పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. రాజకీయ నాయకులు అవినీతి చేస్తే ఏ కాల్ సెంటర్కు ఫోన్ చేయాలి?
ప్రభుత్వ స్కూల్లకు బుక్కులు సప్లై చేయలేక, ప్రభుత్వం హామీ ఇచ్చిన కిట్లు ఏవైతే ఉన్నాయో వాటన్నిటిని సమకూర్చలేక, ప్రతి జిల్లాలో డి.ఈ.ఓల ద్వారా హెడ్మాస్టర్లకు వీడియో కాల్ చేయించి ఎవరైనా అడిగితే బుక్కులన్నీ సప్లై చేసినం, కిట్లన్నీ ఇచ్చినామని చెప్పాలి లేకపోతే మీ మీద చర్యలు తీసుకుంటామని బెదిరిస్తున్నారు. ఈ విషయాలు ఉపాధ్యాయులు బయటబెడతారని దురుద్దేశంతో ఈ రోజు ఉపాధ్యాయుల పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఉపాధ్యాయుల్ని ప్రజల్లో చులకన చేసే దురుద్దేశంతో ప్రకటనలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు.
మరీ ముఖ్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి గారు కోనసీమ జిల్లాల్లో వరద ముంపు ప్రాంతంలో పర్యటన సీఎం మా ప్రాంతానికి వస్తే ఎంతో కొంత మంచి జరుగుతుందని ఆశించిన ముంపు ప్రాంత ప్రజల ఆశలు నీరు కార్చారు. డ్రామా కంపెనీని తలదన్నే విధంగా పెయిడ్ ఆర్టిస్టులను పెట్టుకొని చేస్తున్న పర్యటన హాస్యాస్పదంగా ఉంది.
సీఎం జగన్మోహన్ రెడ్డి గారు బురదలో తిరుగుతున్నారంట? వరద ముంపు ప్రాంతంలో బురద కాక ఏముంటుంది? కేవలం పబ్లిసిటీ ప్రకటనలు తప్ప వరద ముంపు ప్రాంత ప్రజలకు ఈ పర్యటన ద్వారా ప్రయోజనం చేకూరలేదు. ప్రభుత్వం పూర్తిగా అన్ని రంగాల్లో విఫలమైందని స్పష్టంగా అర్థమైంది. అంటూ తీవ్రంగా మండిపడ్డారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

గురువారం, 28 జూలై 2022

రోడ్ల దుస్థితిపై గళమెత్తిన వడ్డిపిల్లి శ్రీనువాసరావు

శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా, ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు మరియు జి.సిగడాం మండలం గంగన్నధోరపాలేం గ్రామం నుండి దేవరవలస గ్రామం వరకు రోడ్లు అస్తవ్యస్తంగా ఉంది. బుధవారం కోత్తకుంకాం పంచాయతీ జనసేన పార్టీ యంపిటిసి అభ్యర్థి వడ్డిపిల్లి శ్రీనువాసరావు రోడ్ల పరిస్థితి చూసి ప్రజలు ప్రయాణించడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పైఅధికారులకు వినతిపత్రం కూడ ఇవ్వడం జరిగింది. వైసీపి ప్రభుత్వం ఇంతవరకు పట్టించుకోవడం లేదు. ఆ రహదారి గుండా చుట్టూ ప్రక్కల 30గ్రామాలు అదే రహదారిపై ప్రజలు ప్రయాణించడం జరుగుతుంది. ఆ రహదారి గుండా గర్భిణీ స్త్రీలు అక్కడిక్కడే డెలివరీ అయ్యే పరిస్థితి జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆరోడ్డును నిర్మాణంపూర్తి చేయాలని జనసేన పార్టీ తరుపున శ్రీనువాసరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే మేము పోరాటానికైన సిద్ధంగా ఉంటామని శ్రీనువాసరావు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు రాష్ట్ర స్థాయి కార్యదర్శి కాకర్ల సన్యాసిరావు, గోవిందపురం పంచాయతీ జనసేన పార్టీ యంపిటిసి అభ్యర్థి అదపాక అప్పలరాజు, కృష్ణాపురం పంచాయతీ జనసేనపార్టీ యంపిటీసి అభ్యర్థి పోట్నూరు లక్ష్మునాయుడు, అదేగ్రామాలుకు చెందిన వీరు కట్ల కోటేశ్వారావు, ఈశర్ల ప్రకాష్ రావు, సువ్వల రాంబాబు, రేగాన తవుడు, ఆర్తి సత్యనారాయణ, కిల్లింశేట్టి. వెంకటరమణ, బీరికట్ల గోవిందరావు, ఏ వెంకటరావు, కోరాడు రమణ, ఈశర్ల శ్రీనువాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బాధితుల పక్షాన మాట్లాడితే దాడులా..??: గుమ్మడిసాని శిల్ప

శతఘ్ని న్యూస్: నార్పల: జనసేనపార్టీ మహిళా నాయకురాల్లను దుర్భాషలాడిన ఎమ్మెల్యే జక్కంపూడి రాజా వెంటనే క్షమాపణ చెప్పాలని జనసేన పార్టీ నాయకులు గుమ్మడిసాని శిల్ప డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉంటుందని, వైకాపా ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా రాజ్యాంగ నిబంధనలు, ప్రజాస్వామ్యాన్ని తుంగలోకి తొక్కుతూ తాము చెప్పిందే శాసనం అంటూ నియంత ధోరణి ఆవలంభిస్తున్నదని ఆరోపించారు. గోదావరి తీర ప్రాంతాల్లో ముంపుకు గురైన బాధితులకు ఒక్కొక్క కుటుంబానికి 10 వేల రూపాయలు అందించేలా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన జనసేనపార్టీ వీరమహిళా నాయకురాల్లపై మహిళలు అనే ఇంగిత జ్ఞానం లేకుండా ఎమ్మెల్యే రాజా పరుష పదజాలంతో దుర్భాషలాడుతూ.. మీ అంతు చూస్తాను అంటూ బెదిరింపులకు పాల్పడటాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని. మహిళలకు ఎమ్మెల్యే రాజా వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మహిళలంతా కలసి నీకు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

అబ్దుల్ కలాంకు ఘన నివాళులు అర్పించిన నరసరావుపేట జనసేన

శతఘ్ని న్యూస్: నరసరావుపేట నియోజకవర్గం: జనసేన పార్టీ కార్యాలయంలో.. బుధవారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఏడవ వర్ధంతి సందర్భంగా సయ్యద్ జానీ నాయకత్వంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం గారు తమిళనాడులోని నిరుపేద కుటుంబాలలో జన్మించి. వీధిలైట్ల కింద చదువుకొని రాష్ట్రపతి స్థాయికి ఎదిగారని.. అంతరిక్ష పరిశోధనలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టారని. విద్యార్థులపై అత్యంత ప్రేమను చూపించే అబ్దుల్ కలాం గారు.. విద్యార్థుల సెమినార్ లోనే మరణించటం.. విద్యపై ఆయనకున్న మక్కువను చాటిందని అన్నారు. దేశ రక్షణకు ఆయన పురశోధనలు ఎంతగానో తోడ్పడ్డాయని. నేటి పౌరులు ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జీవీఎస్ ప్రసాద్ జిల్లా కార్యదర్శి అద్దేపల్లి ఆనంద్ బాబు, కృష్ణం శెట్టి గోవింద్, అచ్చుల సాంబశివరావు, అఫ్రుఖ్ ఆర్ కే యాదవ్, బెల్లంకొండ అనిల్, షేక్ నాగుల్ మేరా, రామారావు, గుప్తా శ్రీకాంత్, విజయ్, మిరియాల సోము,.ఎస్ డి. గౌస్, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు. తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు పాల్పడిన రైతు కుంటుంబానికి జనసేన నేతల పరామర్శ

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, దర్శి నియోజకవర్గంలోని కురిచేడు మండలం పడమర గంగవరం పంచాయతీలోని రెడ్డినపల్లె గ్రామంలో ఆత్మహత్యకు పాల్పడిన రైతు గురవారెడ్డి కుంటుంబాన్ని బుధవారం జనసేన నాయకులు పరామర్శించారు. గురవారెడ్డి కౌలుకు పొలం తీసుకుని సాగు చేస్తూ సరైన దిగుబడి రాక అప్పుల పాలై, వాటిని తీర్చే మార్గంలేక మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు, పడమర గంగవరం పంచాయతీ వార్డు మెంబర్ పసుపులేటి చిరంజీవి, నియోజకవర్గ నాయకులు పుప్పాల పాపారావు, వెంకటయ్యలకు తెలిపి ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వారికి ధైర్యం చెప్పి పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ దృష్టికి విషయం తీసుకెళ్లి పార్టీ పరంగా ఆదుకుంటామని బాధిత కుటుంబ సభ్యులకు జనసేన నాయకులు భరోసా కల్పించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి రైతు ఆత్మహత్యలను నివారించేలా చర్యలు తీసుకోవాలని చిరంజీవి డిమాండ్ చేశారు.

విదేశీ విద్యా దీవెనపై జనసేనాని స్పందిస్తే న్యాయం జరుగుతుంది: సాయి కృష్ణ

శతఘ్ని న్యూస్: విదేశీ విద్య అనేది మధ్య తరగతి కుటుంబాలకు అందని ద్రాక్ష వంటిది, కాని ఆ విదేశీ విద్యను మధ్య తరగతి కుటుంబాలకు సైతం అందాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నటువంటి విదేశీ విద్యాదీవెన పధకం ద్వారా మధ్యతరగతి కుటుంబానికి చెందిన విద్యార్థులు విదేశాలలో చదువుకోవడం జరుగుతుంది. అయితే 2019 సంవత్సరం నుంది స్కాలర్షిప్ కోసం అప్లై చేసుకోవడానికి వెబ్సెట్ ఒపెన్ కావడం లేదు. 2019లో ఆంధ్రప్రదేష్ ప్రభుత్వం విదేశీ విద్యా దీవెన కింద బడ్జెట్ లొ 108 కోట్లు, 2020 సంవత్సరంలో 38 కోట్లు కేటాయించడం జరిగింది. కాని విద్యార్థులకు ఆ దబ్బులు అందట్లెదని ఆంధ్రప్రదేశ్ విజయవాడకి చెందిన సాయి కృష్ణ తేజ మడి అమెరికాలో ఉంటూ ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సమస్యపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్పందిస్తే మాలాంటి విద్యార్థులకు న్యాయం జరుగుతుందని. మధ్యతరగతి యువత పై చదువులు చదువుకుంటే కుటుంబాలు బాగు పడడమే కాకుండా సమాజానికి ఉపయోగపడే ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తారని ఈ సందర్భంగా తేజ అన్నారు.

భారతరత్న అబ్దుల్ కలాంకి సత్తెనపల్లి జనసేన ఘననివాళి

శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి, భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న స్వర్గీయ అబ్దుల్ కలాం 7 వ వర్ధంతిని సత్తెనపల్లి నియోజకవర్గ జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముందుగా నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కలాం చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించిన అనంతరం స్థానిక స్టేషన్ రోడ్డులో గల కలాం విగ్రహంవద్ద నివాళులు అర్పించి ఆ తరువాత పట్టణంలోని మొల్లమాంబ అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం చేయడం జరిగింది. పార్టీ కార్యాలయ ఇంచార్జి శిరిగిరి మణికంఠ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుంటూరు జిల్లా జనసేనపార్టీ అధికార ప్రతినిధి తవిటి భావన్నారాయణ మాట్లాడుతూ... అతి సామాన్య కుటుంబంలో జన్మించిన కలాం అకుంఠిత దీక్షతో, అత్యంత క్రమశిక్షణతో ప్రపంచంలోనే ప్రఖ్యాతిని పొందిన అంతరిక్ష శాస్త్రవేత్తగా ఎదగడం ప్రతిఒక్కరికీ ఆదర్శనీయమని అన్నారు. మిసైల్ మాన్ గా పిలువబడిన కలాం వారి అపారమైన జ్ఞానసంపదతో భారతదేశ రక్షణకోసం చేసిన కృషికి ఫలితంగా భారతప్రభుత్వం దేశపు అత్యుత్తమ పురస్కారం భారతరత్నతో గౌరవించడం దేశానికే గర్వకారణం అని ఆయన అన్నారు. వృద్ధాప్యంలో కూడా దేశవ్యాప్తంగా పర్యటిస్తూ విద్యార్థులను, యువకులను తమ స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసాలతో చైతన్యపరిచిన నిత్యకృషీవలుడు కలాం అని భావన్నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు తోట నరసయ్య, నాదెండ్ల నాగేశ్వరరావు, శిరిగిరి పవన్, కౌన్సిలర్ రంగిసెట్టి సుమన్, వీరమహిళలు నామాల పుష్పలత, మాలెంపాటి సౌజన్య, సూలం రాజ్యలక్ష్మి, జనసైనికులు తాడువాయి శ్రీను, అడపాల ధర్మరాజు, తిరుమలశెట్టి సాంబ, రాయుడు బాలకృష్ణ, కేదారి రమేష్, రుసుం వెంకటేశ్వర్లు, తోట లక్ష్మీనారాయణ, తీర్థాల నాగేశ్వరరావు, నంబూరి శ్రీకాంత్, ఆకుల శ్రీనివాసరావు, తిరుమల సాంబశివరావు, సిసింద్రీ, రామిసెట్టి సన్నీ, గర్నెపూడి చిన్ని, ఎస్.కె ఖాజా, నాగరాజు, చింతల వెంకట్, శివశంకర్, చింతల వెంకట సైదారావు తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 28 జూలై 2022



ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పై చర్యలు తీసుకోవాలి – జనసేన వీర మహిళలు

శతఘ్ని న్యూస్: జనసేన వీర మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసి, దుర్భాషలాడిన రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాపై చర్యలు తీసుకోవాలని రాజానగరం సెంటర్ లో వున్న గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి అక్కడి నుంచి ర్యాలీ గా పోలీస్ స్టేషన్ వరకు వెళ్లి కంప్లెంట్ ఇచ్చిన నియోజకవర్గ ఇంచార్జి మేడా గురుదత్ గారు రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి గంటా స్వరూప గారు , ప్రియ సౌజన్య గారు , బోడపటి రాజేశ్వరి, గండి జయసుధ , కామిశెట్టి హిమశ్రీ , జిల్లా మండల నాయకులు తదితరులు.

అబ్దుల్ కలాం కు నివాళులు అర్పించిన కదిరి శ్రీకాంత్ రెడ్డి

శతఘ్ని న్యూస్: భారత దేశ 11 వ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ డా. ఏ.పి. జె అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నివాళులు అర్పించిన జనసేన పార్టీ తాడిపత్రి నియోజకవర్గ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి. ఈ సదర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అబ్దుల్ కలాం గారు దేశానికి చేసిన సేవల గురించి తెలియజేసి.. అదేవిధంగా జనసైనికులు అందరు అబ్దుల్ కలాం గారి భావజాలాన్ని అనుసరించాలని.. మనవంతుగా దేశ సేవలో పాలు పంచుకోవాలని కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు కిరణ్, అయూబ్, మణికంఠ, రసూల్, నాగార్జున, అజయ్ పాల్గొన్నారు.

వీర మహిళలు,జనసైనికులు భారీగా పాదయాత్ర

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కృష్ణ జిల్లా నందిగామ నియోజకవర్గంలోని జనసేనపార్టీ కార్యాలయం నుండి జనసేన వీర మహిళ విభాగం అద్వర్యంలో వీర మహిళలు,జనసైనికులు భారీగా పాదయాత్రగా నందిగామ పట్టణ గాంధీసెంటర్, రైతుపేట మీదుగా అంబరుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సత్తెమ్మ తల్లి అమ్మవారి కి సారే (చీర,గాజులు,పసుపు,కుంకుమ, పూలు,పళ్లు) సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ యొక్క సారె సమర్పణ యొక్క ముఖ్య ఉద్దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారు 2024 లో ముఖ్యమంత్రి అవ్వాలని ఆయన ఆరోగ్యం మరింత మెరుగ్గా కోలుకొని రాష్ట్రమంతటా పర్యటించి ప్రజా సమస్యల్ని పరిష్కరించాలని,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి గోత్రనామాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.రాష్ట్రం బాగుండాలని రాబోయే ఎన్నికల్లో జనసేన జెండా ఎగురవేసి అధికారంలోకి రావాలని అమ్మవారిని కోరుకున్నట్లు జనసేన వీరమహిళలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కృష్ణా–పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యులు , జిల్లా కమిటీ, మండల కమిటీ మరియు నియోజవర్గ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 28 జూలై 2022



జనసేనతో నా ప్రయాణం ...

''జనసేనతో నా ప్రయాణం'' ప్రధాన ధ్యేయం ఏమిటంటే ఎంతో కాలంగా శ్రమిస్తున్న జనసైనికులు, వీరమహిళలు, నాయకులు, టెక్నికల్ టీం, ఎన్నారై టీమ్స్, జనసేనతో వారి వారి ప్రయాణాలు, జనసేనుడితో అనుబంధం, సమాజం పట్ల వారి ఆలోచనలు, జనసేనని నిలబెట్టేందుకు వారి కృషి, జనసేనకి వారి తోడ్పాటు వారి మాటల్లో వివరించే చక్కని వేదిక...!
మా ఈ శతఘ్నిన్యూస్ జనసేనతో నా ప్రయాణం...!

ఒక మధ్య తరగతి కుటుంబంలో పుట్టి బెంగుళూరులో ఐటి ఉద్యోగం చేసుకుంటూ తనదైన శైలిలో సోషల్ మీడియాలోనే కాకుండా క్షేత్ర స్థాయిలో జనసేన సిద్ధాంతాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్ళేందుకు మరియు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారిని గెలిపించడం కోసం ఎన్నికల ముందు నెలరోజులు ఆఫీసుకు సెలవు పెట్టి మరీ భీమవరంలో ప్రచారం చేసినటువంటి ''పెన్నమరెడ్డి నాగబాబు'' గారితో ఈనాటి మన ''జనసేనతో నా ప్రయాణం''. జనసేనతో నా ప్రయాణం అనే శీర్షిక ద్వారా జనసేనతో ఆయన ప్రయాణం ఎపుడు మొదలయింది, ఎలా మొదలయింది అనే విషయాలు ఆయన మాటల్లో తెలుసుకుందాం.

శతఘ్నిన్యూస్: నమస్కారం నాగబాబుగారు..! పాఠకులకు మీ గురించి, మీ కుటుంబ నేపద్యం గురించి చెప్పండి?

నాగబాబు: నా పేరు పెన్నమరెడ్డి నాగబాబు, మాది అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం, పి గన్నవరం మండలం, ఊడిమూడి గ్రామం. మా నాన్నగారు రైతు, మా అమ్మగారు గృహిణి మాది ఒక మధ్యతరగతి కుటుంబం నేను ఐటీ ఫీల్డ్ లో సెటిల్ అయ్యాను. నా విద్యాభ్యాసం మొత్తం తూర్పుగోదావరి మరియు పశ్చిమగోదావరి జిల్లాలోనే జరిగింది. ఎంసీఏ 2007లో పూర్తయిన తరువాత నేను హైదరాబాద్ రావడం జరిగింది. తర్వాత జాబ్ సెర్చ్ లో భాగంగా బెంగళూరు వెళ్ళాను. ఒక 15 సంవత్సరాలు బెంగళూరులో ఉండి ఇప్పుడు తిరిగి హైదరాబాద్ వచ్చాను వచ్చి ఐటి జాబ్ చేస్తున్నాను.

శతఘ్నిన్యూస్: అసలు మీరు రాజకీయాలలోకి రావడానికి గల కారణాలు..? రాజకీయాలలో మీకు స్ఫూర్తి ఎవరు?

నాగబాబు: నేను ఐటీ కంపెనీలో మేనేజరుగా పనిచేస్తున్నాను. నా ఆధ్వర్యంలో 30 మంది పనిచేస్తున్నారు. నాకు ఉదయం 9:00 గంటలకు కాల్స్ మొదలైతే సాయంత్రం 5 గంటల వరకు ఉంటాయి. సమయం సరిపోదు కానీ అయినా నేను రాజకీయాలపై ఆసక్తి చూపుతున్నాను అంటే అది పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితోనే. ధనం మీద వ్యామోహంలేని వ్యక్తి రాజకీయాల్లోకి వస్తే అటువంటి నాయకుడు ప్రజలకు కచ్చితంగా న్యాయం చేస్తారు. అందువలన నేను కూడా రాజకీయాల వైపు ఆసక్తి చూపడం జరిగింది. లేకపోతే ఇప్పటికి నేను ఏ యూఎస్ లేదా యూకేలో స్థిరపడి ఉండేవాడిని. పవన్ కళ్యాణ్ గారు 2007లో సీఎంపిఎఫ్ కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ మొదలుపెట్టినప్పుడు ఆయనను ప్రత్యక్షంగా కలిసి మాట్లాడటం జరిగింది. అప్పుడే ఆయన సమాజం కోసం కృషి చేసే తపనతో ఉన్నారని నేను నిర్ణయించుకున్నాను. 2009లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ స్థాపించినప్పుడు అందరూ చిరంజీవి గారి ఆలోచనలను అనుసరిస్తూ ఉంటే నేను మాత్రం యువరాజ్యం పవన్ కళ్యాణ్ గారి ఆలోచనలు అనుసరించేవాడిని. అలాంటిది ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చేసరికి నేను కూడా రాజకీయాల్లోకి వచ్చాను.

శతఘ్నిన్యూస్: ఒకవేళ పవన్ కళ్యాణ్ గారు రాజకీయాలలోకి రాకపోతే మీరు ఏమి చేసేవారు?

నాగబాబు: ఒకవేళ పవన్ కళ్యాణ్ గారు రాజకీయాల్లోకి రాకపోతే నేను నా కెరీర్లో ఎదుగుదలకు ప్రయత్నించే వాడిని. ముందుగా చెప్పినట్లు నేను ఏ యూఎస్ లేదా యూకేలో స్థిరపడి ఉండేవాడిని.

శతఘ్నిన్యూస్: పి.గన్నవరం నియోజకవర్గంలో జనసేనకు ప్రజలలో స్పందన ఎలా ఉంది?

నాగబాబు: 2019 సంవత్సరం పి.గన్నవరం నియోజకవర్గం నుండి జనసేన తరపున పాముల రాజేశ్వరి గారు పోటీ చేశారు. 35 వేల ఓట్లు వచ్చాయి. తరువాత ఆవిడ ఏక్టివ్ గా లేరు. పి గన్నవరం నియోజకవర్గంలో ఇన్చార్జి లేకుండా రాష్ట్రంలోనే అత్యధిక క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేసి రాష్ట్రంలో మొట్ట మొదటి స్థానంలో ఉంది. మా నియోజకవర్గంలో అత్యధిక జెండాలు ఎగురవేయడం అంటే జెండా దిమ్మలు నిర్మించడం కూడా జరిగింది. పి గన్నవరం నియోజకవర్గంలో నాలుగు మండలాలకు చెందిన నలుగురు మండలాధ్యక్షులు వారి పరిధిలో వారు కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. కొత్తవారు కూడా చాలామంది పార్టీలో చేరడం జరిగింది. కులమతాల బేధం లేకుండా పార్టీ కొనసాగుతుంది. 2019 సంవత్సరం కంటే 2024 వ సంవత్సరానికి పార్టీ చాలా పుంజుకుంటుందని చెప్పగలను. ఇప్పుడు పార్టీకి చెందిన కార్యక్రమాలు చేయడంలో పి.గన్నవరం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉంది.

కొనసాగింపు తదుపరి పేజీలో...

SRI TV
శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 28 జూలై 2022



ఒక మంచి పేరున్న అభ్యర్థికి టిక్కెట్ ఇస్తే రాష్ట్రంలో పార్టీ గెలిచే నియోజకవర్గాల్లో ఖచ్చితంగా పి.గన్నవరం నియోజకవర్గం ఉంటుందని చెప్పగలను.

శతఘ్ని న్యూస్: జనసేనతో మీ ప్రయాణం ఎలా ప్రారంభమయ్యింది?

నాగబాబు: పవన్ కళ్యాణ్ గారు 2007లో సీఎంపిఎఫ్ కామన్ మ్యాన్ ప్రొటెక్షన్ ఫోర్స్ మొదలుపెట్టినప్పుడు ఒకరోజు జల్సా షూటింగ్ సమయంలో ఆయనను ప్రత్యక్షంగా కలిసి సుమారు ఒక గంట మాట్లాడటం జరిగింది. అప్పుడే ఆయన సమాజంలో మార్పు కోసం కృషి చేసే తపనతో ఉన్నారని ఆయన మాటల్లో తెలిసింది. ఆ సమయంలోనే నెను కూడా ఆయనతో కలిసి నడవాలని నిర్ణయించుకున్నాను. తర్వాత ఆయన పార్టీ స్థాపించిన మొదటి రోజు నుండి నా ప్రయాణం జనసేనతో ప్రారంబమయింది.

శతఘ్ని న్యూస్: పార్టీని ప్రజలలోకి బలంగా తీసుకెళ్ళేందుకు.. జనసేన తరపున మీరు చేసిన కార్యక్రమాలను తెలియచేయగలరు?

నాగబాబు: నేను నా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే వారాంతపు సెలవుల్లో 2019కి ముందు ఒక మూడు వేల ఓట్ల నమోదు చేయించడం జరిగింది. క్రియాశీలక సభ్యత్వం కూడా చేయించడం జరిగింది. వారాంతపు సెలవుల్లో బెంగళూరు పక్కన ఆంధ్రప్రదేశ్ జిల్లాలు అయినటువంటి చిత్తూరు, మదనపల్లి మరియు జి.డి నెల్లూరు మొదలైన జిల్లాలకు పర్యటించి జనసేన పార్టీ సిద్ధాంతాలను మరియు ఆశయాలను ప్రచారం చేయడం జరిగింది. అక్కడి ప్రాంతీయ నాయకులకు కొంత నిధులు మరియు పార్టీ క్యాంపెయినింగ్ సామాగ్రిని సహాయం చేయడం జరిగింది. అంతే కాకుండా ఆయన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి సోషల్ మీడియా ద్వారా కూడా చాలా కృషి చేశాం.

శతఘ్ని న్యూస్:: 2019 ఎన్నికలలో ఒక సీటు వచ్చింది? ఇపుడు అది కూడా లేదు అలాంటిది మీరు ఏ నమ్మకంతో పని చేస్తున్నారు?

నాగబాబు: మా నాయకుడు ప్రజలకు అండగా నిలబడతారనే నమ్మకంతో పనిచేస్తున్నాం. ఆయన రాజకీయాలలోకి వచ్చినపుడే ప్రజల కోసం పోరాడతానని అన్నారు. గెలుపు ఓటములను పక్కనపెట్టి ఆయన పనిచేశారు ఖచ్చితంగా 2019లో మేము డిజప్పాయింట్ అయ్యాము. అది అంతా కూడా కొద్ది రోజులు మాత్రమే. తర్వాత ఆయన నిలబడ్డారు ఆయన వెనక మేము నిలబడ్డాం. పవన్ కళ్యాణ్ గారు సీఎం అయ్యే వరకు ఆయన వెంటే ఉంటాము. జనసేన పార్టీ నాయకులు పార్టీని వదిలి పెట్టినా జనసైనికులు మాత్రం ఎటూ వెళ్ళరు. ఆయన వెంటే నడుస్తారు. జనసైనికుల సంఖ్య మాత్రం ఎప్పటికీ పెరుగుతూనే ఉంటుంది. ఉదాహరణ ఏమిటంటే 2019 సంవత్సరంలో జనసేనలో ఉన్నవారు 15, 16, 17 సంవత్సరాల పిల్లలు ఎక్కువగా ఉన్నారు. అప్పుడు వారికి ఓట్లు లేవు కానీ ఇప్పుడు 2022 సంవత్సరానికి వారికి అందరికీ ఓటు హక్కు వస్తుంది కాబట్టి మా సైన్యం ఎప్పటికి పెరుగుతూనే ఉంది. మా నాయకుడు బలంగా ఉన్నారు కాబట్టి అత్యాశ లేకుండా పని చేస్తూనే ఉంటాము. మార్పు మొదలవుతుంది ఖచ్చితంగా మార్పు సాధిస్తాం.



శతఘ్ని న్యూస్: అసలు ఐటి టీం ప్రాధాన్యత ఏమిటి? జనసేనను బలపరచడంలో ఐటి టీం ఎంతవరకు విజయవంతం అయ్యింది?

నాగబాబు: ఐటి ద్వారా ఏం చేస్తామంటే ఏ గ్రామంలో, ఏ వార్డులో, ఏ కులం, ఏ మతం వారికి ఎన్ని ఓట్లు ఉన్నాయి..? ఎవరు ఎలా ప్రభావితం అవుతారు అనేది అంచనా వేయొచ్చు. దీనినే డేటా ఎనలిటిక్స్ అంటారు. వైసీపీకి పనిచేసే ప్రశాంత్ కిషోర్ గారు కూడా ఐటి టీంతోనే పనిచేస్తారు. కొన్ని యాప్స్ క్రియేట్ చేసి వాటితోనే పనిచేస్తారు ఆయన. అలాగే 2009, 2014, 2019 డేటా అంతా కలిసి బిగ్ డేటా అంటారు. ఎవరికి ఓట్లు శాతం ఎంత ఉంటుందో ముందే అనాలసిస్ చేసి దానిని ఎలా కన్వర్ట్ చేయవచ్చు. పి.గన్నవరంలో నాలుగు మండలాలు ఉన్నాయి. ఒక్కో మండలంలో ఒక్కో సమస్య ఉంది. ఆ గ్రామానికి వెళ్లి ఆ సమస్య గురించి మాట్లాడి అక్కడి ప్రజలను ప్రభావితం చేయవచ్చు. ఇటువంటి డేటా మొత్తం ఐటి టీం సేకరిస్తుంది. ఇంతే కాకుండా కాకుండా కొన్ని కొత్త కొత్త యాప్స్ ఐటి టీం డెవలప్ చేస్తుంది. క్రియాశీలక సభ్యత్వం నమోదు చేయడంలో ఐటి టీం చేసిన యాప్ ద్వారానే చేస్తున్నారు. పార్టీ వెబ్ సైట్ కానీ, పార్టీ సిద్ధాంతాలను, పార్టీ మేనిఫెస్టోలను సామాన్య నాయకుల కంటే కూడా ఐటి టీం బాగా వివరిస్తుంది. ఎందువలన అంటే వారు ఎడ్యుకేటెడ్ కాబట్టి వారు ప్రజలలోకి బాగా చేరవేస్తారు.

శతఘ్ని న్యూస్: మీరు బెంగళూరులో ఉంటూ ఆంధ్రా రాజకీయాలను ఎంతవరకు ప్రభావితం చేయగలను అనుకున్నారు?

నాగబాబు: బెంగళూరులో ఉంటూ ఎన్నికలకు ఒక సంవసరం ముందు నుండే వారాంతపు సెలవులలో బెంగళూరు పక్కన ఆంధ్రప్రదేశ్ జిల్లాలు అయినటువంటి చిత్తూరు, మదనపల్లి జి.డి నెల్లూరు మొదలైన జిల్లాలకు పర్యటించి జనసేన పార్టీ సిద్ధాంతాలను మరియు ఆశయాలను ప్రచారం చేయడం జరిగింది. ఎన్నికలకు ముందు మా నియోజకవర్గం అయినటువంటి పి.గన్నవరం, అమలాపురం మరియు రాజోలు నియోజకవర్గాలలో ప్రచారం చేయడం జరిగింది. ఎన్నికలకు ఒక నెల ముందు ఆఫీసుకు సెలవు పెట్టి భీమవరంలో కళ్యాణ్ గారి గెలుపు కోసం ప్రచారం చేయడం జరిగింది. పర్టి తరపున మా నియోజకవర్గంలో చేసిన కార్యక్రమాలన్నిటిని ప్రతిరోజు సాయంత్రం సోషల్ మీడియాలో బాగా ప్రచారం చేసేవాడిని.

శతఘ్ని న్యూస్: మీరు ఐటి టీంలో ఉంటూ జనసేన కోసం ఎమైనా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరిగిందా? ఐటి టీం ద్వారా మీరు చేసిన కొన్ని కార్యక్రమాలను తెలుపగలరు?

నాగబాబు: ప్రత్యేక ప్రణాళికలు అంటూ సొంతంగా ఏమీ రూపొందించలేదు. బెంగళూరులో ఉండే తెలుగువారితో కూడా సభ్యత్వ నమోదు చేయించడం జరిగింది. జనసేన సిద్ధాంతాలను మరియు మేనిఫెస్టోలోని అంశాలను కరపత్రాలలో ముద్రించి వారాంతాల్లో అందరికీ పంచడం, అది కాకుండా

కొనసాగింపు తదుపరి పేజీలో...

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 28 జూలై 2022



ఐటీ టీం ద్వారా 175 నియోజకవర్గాల్లో 175 ఐటి వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేయడం జరిగింది. ఆ నియోజకవర్గంలో ఉన్న ఎన్నారైలను కూడా ఆ గ్రూపులలో యాడ్ చేయడం జరిగింది. ఎందుకు అంటే సొంత నియోజకవర్గంలో వాళ్ళ నాయకులతో కోఆర్డినేట్ చేసుకుని వర్క్ చేసుకుంటారు అనే ఉద్దేశంతో చేయడం జరిగింది. అది ఏమైనా కావచ్చు ఫండింగ్ విషయం గానీ ఏదైనా సపోర్ట్ కోసం గానీ ఉపయోగపడతాయి అని. ఐటి మెంబర్స్ సోషల్ మీడియాలో ఉన్నందువల్ల ఎవరు స్టేట్ లీడర్ కాలేరు. సొంత నియోజకవర్గం మీద ఫోకస్ చెయడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది అనే ఉద్దేశం మాత్రమే.

శతఘ్ని న్యూస్: 2019 ఎన్నికలలో పవన్ కళ్యాణ్ ను గెలిపించడానికి భీమవరంలో ఉండి ఎంతో శ్రమపడ్డారు.. అది అంతా వృధా అయిపోవడానికి కారణలు ఏమి అయి ఉండవచ్చు?

నాగబాబు: ఇక్కడ నేను మాత్రం ఖచ్చితంగా ఒక విషయం చెప్పగలను, అదేమిటంటే 2019లో మేము పడిన శ్రమ వృధా అయిపోయింది అని నేను అనను అనుకోలేదు కుడా. 2019 ఎన్నికల్లో ఒక నెల ముందు నుండి సెలవు పెట్టి ప్రచారం చేశాను. ఆయన భీమవరంలో ఓడిపోలేదు ఖచ్చితంగా 5000, 6000 ఓట్లతో ఆయన గెలుపొందారు. ఎప్పుడైతే ఎలక్షన్ రిజల్ట్ 140 ప్లస్ సీట్లు వచ్చాయో ఎలక్షన్ కౌంటింగ్ వద్ద ఉన్న జనసైనికులను భయభ్రాంతులకు గురిచేశారు. అప్పటికే గవర్నమెంట్ ఫామ్ అయిపోయిందన్న ఉద్దేశంతో ప్రజలను ప్రభావితం చేశారు తప్ప పవన్ కళ్యాణ్ గారు భీమవరంలో ఓడిపోలేదు. పవన్ కళ్యాణ్ గారు భీమవరంలో గెలిచారు అన్న నమ్మకం అయితె నూటికి నూరు శాతం నాకు నమ్మకం ఉంది. వీరవాసరం మండలం భీమవరం టౌన్ లో ఒక నెలరోజులు 50 మంది సభ్యులతో తిరిగిన వ్యక్తిగా నేను చెబుతున్నాను కళ్యాణ్ గారు భీమవరంలో గెలిచారు. గాజువాక లో ఓడిపోయారు అంటే ఒప్పుకుంటాను కానీ ఖచ్చితంగా పవన్ కళ్యాణ్ గారు భీమవరంలో మాత్రం విజయం సాధించారు.

శతఘ్ని న్యూస్: మీ నియోజకవర్గంలో జనసేనను బలోపేతం చేయడనికి ఏ విధంగా ప్రయత్నిస్తున్నారు? జనసేనలోకి ఇతర నాయకులను ఆహ్వానించే ప్రయత్నాలు ఏమైనా చేస్తున్నారా?

నాగబాబు: ప్రస్తుతం నియోజకవర్గంలో 4 మండలాలకు సంబంధించి ఒక ప్రోటోకాల్ ఉంది. నాలుగు మండలాలకు నలుగురు మండల అధ్యక్షులు ఉన్నారు. ప్రతి మండలానికి ఒక కమిటీ ఉంది. ఏ మండలానికి సంబంధించిన కార్యక్రమాలు ఆ మండల అధ్యక్షులు చూసుకుంటున్నారు. వారికి ఏదైనా సహాయం కావలసి వస్తే మేము వెనక ఉండి సహాయం చేస్తా ఎలక్షన్స్ కు ఒక సంవత్సరం ముందు నుండి కొన్ని ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాం. ముఖ్యంగా ప్రతి ఊరిలోనూ కుల మత భేదాలు లేని ప్రాంతీయ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం. ప్రస్తుత ప్రభుత్వం ఏ కార్యక్రమాలు సరిగా నిర్వహించడం లేదని ప్రజలందరికీ తెలుసు, అలాగే తెలుగుదేశం ప్రభుత్వం పైన కూడా ఎవరికీ నమ్మకం లేదు. కనుక ప్రస్తుతం ప్రజలందరూ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం బలంగా కోరుకుంటున్నారు. రాష్ట్రానికి ముఖ్యంగా మంచి నాయకుడి అవసరం ఉంది కాబట్టి గ్రామాల్లో ఉన్న ప్రతి నాయకుడిని పార్టీలోకి ఆహ్వానించి పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నాం.

శతఘ్ని న్యూస్: జనసేనాని తలపెట్టినటువంటి కౌలు రైతు భరోసా యాత్ర గురించి మీ అభిప్రాయం చెప్పండి?

నాగబాబు: కౌలు రైతు భరోసా యాత్ర ఇది చాలా మంచి కార్యక్రమం. రైతు అంటే ఎంతో కొంత పొలం ఉండి పండించుకుంటారు. ముఖ్యంగా కౌలు రైతు అంటే వేరే భూస్వామి దగ్గర భూమిని తీసుకుని వ్యవసాయం చేస్తుంటారు. వారి పరిస్థితి మరీ దారుణంగా ఉంది. రైతుబిడ్డగా కౌలు రైతుకు ఎన్ని సమస్యలు ఉంటాయని నాకు తెలుసు. ఒక ఎకరానికి 30 వేల రూపాయల నుండి 40 వేల రూపాయల వరకు చెల్లించాల్సి ఉంటుంది. ఎరువులు పెట్టుబడి తీసేసి పైకి రావాలి అంటే చాలా కష్టం. ప్రకృతి విపత్తుల్ వలన కూడా ఇబ్బంది ఉంటుంది. ఆత్మహత్యలకు పాల్పడుతున్న రైతు కౌలు రైతులే ఎక్కువ మంది ఉంటారు. అందుకే కౌలు రైతు భరోసా చాలా మంచి కార్యక్రమం. రైతు భీమా పథకం అనేది పవన్ కళ్యాణ్ గారు 2019 మేనిఫెస్టోలో ఒక ముఖ్య అంశంగా చేర్చడం జరిగింది. దానిని ప్రజల్లో బలంగా ప్రచారం చేయడం కూడా జరిగింది. కానీ అది రైతులకు సరిగా అర్థం కాకపోవడం వల్ల రైతులు జనసేనకు సహకరించలేకపోయారు. రైతులు వారు పండించిన సొసైటీకి రెండు మూడు నెలల తర్వాత కూడా వారికి రావలసిన పైకం రావట్లేదు. వైసిపి ప్రభుత్వంలో రైతులకు పెట్టుబడులు తీసుకుని వచ్చి అప్పులు తీర్చలేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ సమయంలో పవన్ కళ్యాణ్ గారు తన సొంత ధనంతో 30 కోట్ల రూపాయలు మూడు వేల మంది ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతులకు ఒకొక కూటుంబానికి ఒక లక్ష రూపాయల చొప్పున సహాయం అందించడం జరుగుతుంది. ఇది జనసేన పార్టీ చేపట్టిన చాలా మంచి కార్యక్రమం.

కొనసాగింపు తదుపరి పేజీలో...

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 28 జూలై 2022



శతఘ్ని న్యూస్:: దేశంలోనే ఏ పార్టీ కూడా చేయనటువంటి క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమంపై మీ అభిప్రాయం?

నాగబాబు: ప్రతి పార్టీలోనూ పార్టీ బలంగా ఉండాలంటే పార్టీకి కార్యకర్తలే బలం. నాయకుడు బలంగా ఉండాలంటే జనసైనికులు బలంగా పనిచేయాలి... అందుకే పవన్ కళ్యాణ్ గారు కార్యకర్తలందరికీ క్రియాశీలక సభ్యత్వంతో పాటు 500 రూపాయలతో వారికి ఐదు లక్షల రూపాయల ప్రమాద మరియు మరణ భీమాను అందించడం జరుగుతుంది. ఇది కూడా ఒక మంచి కార్యక్రమం చెప్పవచ్చు. ఈరోజు జనసేనలో చాలా మంది పార్టీ నాయకులు ఉన్నారు కానీ ఆ నాయకులందరూ ఎంతవరకు పార్టీ శ్రేయస్సు కోరి మనతో నిలబడతారో తెలియదు. ఎన్నికల ముందు కొంతమంది పార్టీలో ఉన్నారు తర్వాత బయటకు వెళ్లిపోయారు. కానీ జనసైనికులలో మాత్రం ఏ మార్పూ లేదు. పవన్ కళ్యాణ్ గారు పార్టీ స్థాపించినదే జనసైనికులను చూసి అంతేకాని నాయకులను చూసి కాదు. జనసైనికులు చూపించే అభిమానానికి పవన్ కళ్యాణ్ గారు ఈ కార్యక్రమం చేపట్టారు.



శతఘ్ని న్యూస్: మీ నియోజకవర్గంలో ప్రధానంగా ఉన్న సమస్యలు ఏమిటి వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఏ విధంగా తీసుకురానున్నారు?

నాగబాబు: మా నియోజకవర్గంలో ప్రధానమైన ఇబ్బంది అంటే రోడ్లు సరిగా లేకపోవడం, మా గన్నవరం నియోజకవర్గంలో రోడ్లు సుమారు 70 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. నియోజకవర్గంలో అయినవిల్లి, అంబాజీపేట, పి.గన్నవరం మరియు మామిడికుదురు మండలాలు ఉన్నాయి. ఈ నాలుగు మండలాల్లో రోడ్లను పరిశీలిస్తే చాలా దారుణంగా ఉన్నాయి. అది చాలా పెద్ద సమస్య. తర్వాత సమస్య ఏమిటంటే మా నియోజకవర్గంలో చాలా పంచాయతీలు గోదావరి పక్కనే ఉన్నాయి కాని ఇసుక మాత్రం దొరకడంలేదు. గోదావరి నది పక్కన ఉన్న గ్రామాలకే ఇసుక దొరకడం లేదు అంటే ఇంకా మిగతా గ్రామాల పరిస్థితి ఏమిటి..? గోదావరి బిడ్డలై ఉండి సామాన్య ప్రజలకు ఇసుక దొరకడం లేదు అంటే సిగ్గుపడాల్సిన విషయం. ప్రభుత్వం ఏ రోజు ఏ పాలసీ పెడుతున్నారో తెలియదు. ఇంతకు ముందు ఇసుక లారీ రెండు వేల రూపాయలు ఉండేది కాని ప్రస్తుత కాలంలో 20 వేల రూపాయలకు కొనుగోలు చేయవలసి వస్తుంది. తర్వాత మా నియోజకవర్గం ఎమ్మెల్యే గారిని ఎన్నికల్లో చూడడమే గానీ తరువాత ఏ సమస్య వచ్చినా ఆయన స్పందన చాలా తక్కువగా ఉంటుంది. ప్రతి నియోజకవర్గంలో ఉండే మద్యపాన నిషేదం మరియు నిరుద్యోగ సమస్య ఈ రెండూ మామూలే కానీ రోడ్లు సరిగా లేకపోవడం వల్ల చాలా యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. రోడ్డు సరిగా లేకపోవడం, ఇసుక, మద్యపాన నిషేదం మరియు నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను.

శతఘ్ని న్యూస్: మీ భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుంది?

నాగబాబు: మా భవిష్యత్తు కార్యాచరణ ఎప్పుడు పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిని చేయాలని. ఎన్ని సీట్లు ఎక్కువగా ఎలా గెలుచుకోవాలి అని. అంతేగాని నాకు ప్రత్యేకమైన అజెండాలు ఏమీ లేవు. ఇంతకుముందు నాకు రాజకీయాలపై పెద్దగా ఆసక్తి లేదు. పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో నేను రాజకీయాల్లోకి ప్రవేశించడం జరిగింది. నేను ఆయన స్ఫూర్తితోనే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాను. పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిని చేయడమే నా ప్రధాన కార్యాచరణ.

శతఘ్ని న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మీకు నచ్చిన అంశాలేమిటి?

నాగబాబు: ప్రజలలో మార్పు తీసుకువచ్చి కొత్తతరం రాజకీయాలు వెలుగులోకి తీసుకు వస్తాను అన్నది నాకు నచ్చిన విషయం. అలాగే కొత్తతరం నాయకులను రాజకీయాలలోకి తీసుకువచ్చారు. రబ్బరు చెప్పులు వేసుకున్న వారితో రాజకీయం చేయిస్తా అని చెప్పారు అలానే అన్నమాట ప్రకారం సీట్లు కేటాయించారు. ఆయన ప్రజలకు నిస్వార్థంగా సహాయం చేస్తారని నమ్మకం కలగడానికి కారణం ఏమిటంటే ఆయనకు డబ్బు మీద వ్యామోహం లేకపోవడమే. ఆయన దగ్గర 30 కోట్ల 500 రూపాయలు ఉంటే 30 కోట్లు ప్రజల అవసరాలకు వినియోగించి ఆయన వద్ద తన కోసం ఐదు వందలు మాత్రమే ఉంచుకుంటారు. ధనం మీద వ్యామోహం లేని ఏ వ్యక్తి అయినా కచ్చితంగా ప్రజలకు సహాయం చేస్తారు. ఆయన కుడి చేతితో సాయం చేస్తే ఎడమ చేతికి కూడా తెలియనివ్వరు. అంతే కాకుండా ఆయన చాలా సామాన్య వ్యక్తిలా చాలా సాధారణంగా ఉంటారు. తర్వాత ఆయన ధైర్యం చాలా నచ్చుతుంది. చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెట్టి ఎన్నికల్లో ఓటమి తర్వాత ఆయన పార్టీని కాంగ్రెస్లో విలీనం చేసి సొంత సామాజికవర్గ నాయకులు దూషిస్తున్నా కుడా అవేమి పట్టించుకోకుండా ఆయన జనసేన పార్టీని స్థాపించడం అనేది చాలా ధైర్యవంతమైన విషయం. ఆయన పార్టీ స్థాపించిన తరువాత ఒక నియోజకవర్గంలో మాత్రమే గెలుపు సాధించినా వెనకడుగు వేయకుండా అపుడు ఎంత ఉత్సాహంతో ముందుకు తీసుకు వెళ్ళారో ఇపుడు కూడా అంతే ఉంత్సాహంతో పార్టీని ముందుకు తీసుకు వెళ్ళడం అనేది ప్రశంసించదగిన విషయం. ఆయన పట్టుదలతో విజయం సాధిస్తారు అనే నమ్మకం చాలా ఉంది. తప్పనిసరిగా అనుకున్న టార్గెట్ అయితే సాధిస్తారు.

శతఘ్ని న్యూస్: అక్టోబర్ నుండి పవన్ కళ్యాణ్ యాత్ర ప్రారంభం కాబోతుంది దాని ప్రభావం ఎలా ఉండబోతోందని మీ అభిప్రాయం?

నాగబాబు: యాత్ర ప్రభావం అయితే పార్టీపై ఖచ్చితంగా ఉంటుంది. ప్రస్తుత అధికార పార్టీ నాయకులు గానీ ప్రతిపక్ష పార్టీల నాయకులు గానీ జనసేన పార్టీలో చేరడానికి క్యూ కడతారు. కానీ పవన్ కళ్యాణ్ గారు మాత్రం ప్రతి వ్యక్తి గుణగణాలను అన్నింటినీ పరిగణనలోకి తీసుకుని మాత్రమే వారిని ఆయన పార్టీలోకి ఆహ్వానించడం జరుగుతుంది. ప్రభుత్వంపై వ్యతిరేకత పార్టీ కార్యకర్తలకు, నాయకులకు కూడా ఉంది. ఇప్పుడు వైఎస్సార్సీపీ చేపట్టిన పథకాలపై పార్టీలోని వారు కూడా అసంతృప్తిగా ఉన్నారు. ఇక తెలుగుదేశం పార్టీ విజయం ప్రజలకే కాదు పార్టీ నాయకులకు కూడా నమ్మకం లేదు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కూడా పవన్ కళ్యాణ్ గారు ఎప్పుడు పిలిస్తే అప్పుడు పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారు.

కొనసాగింపు తదుపరి పేజీలో...

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
గురువారం, 28 జూలై 2022

అంతే కాకుండా ముందు ప్రజారాజ్యం పార్టీలో పనిచేసిన కార్యకర్తలు ఇప్పటి వరకూ ఉన్నారు. సామాజిక కార్యక్రమాలు చేసేవారు పెద్దలు అందరూ కళ్యాణ్ గారు బయటికి వస్తే పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారు. యాత్ర మొదలైన తర్వాత మాత్రం రాష్ట్ర రాజకీయాలు మొత్తం జనసేన పార్టీ వైపు తిరుగుతాయి.

శతఘ్ని న్యూస్: జనసేనకు మీడియా సపోర్ట్ లేదు? మీడియా సపోర్ట్ లేకపోయినా మీరు గ్రామస్థాయి వరకు వెళ్ళగలుగుతున్నారా?

నాగబాబు: ఇంతకు ముందు రాజకీయాలు మొత్తం మీడియా ప్రచారం పైనే ఆధారపడి ఉండేవి. ఇప్పుడు కొంత వరకూ సోషల్ మీడియాపై కూడా ఆధారపడి ఉన్నాయి. పవన్ కళ్యాణ్ గారు చెప్పారు చేతిలో ఫోను ఉన్న ప్రతి ఒక్కరు ఒక విలేఖరి, జనసైనికులే మాకు మీడియా అని. సోషల్ మీడియాలో జనసైనికులందరు ద్వారా ప్రచారం కొనసాగిస్తున్నారు. పెద్దలు మాత్రమే మీడియా చానల్స్ ఏమి చూపిస్తే అవి చూసి వాటిపై ఆకర్షితులు అవుతున్నారు. గత ఐదు సంవత్సరాలుగా యూట్యూబ్ ఛానల్స్ వల్ల చాలా మార్పు వచ్చింది. వచ్చే 5 సంవత్సరాలలో కూడా ఇంకా ఎక్కువ మార్పు వచ్చే అవకాశం ఉంది.

శతఘ్ని న్యూస్: 2024 లో ప్రజల తీర్పు ఎలా ఉండబోతోందని మీరు అనుకుంటున్నారు?

నాగబాబు: నేను ఒక మాటలో చెప్పాలంటే 2024లో జనసేన ప్రస్తావన లేకుండా గవర్నమెంట్ ఏర్పడదు. ఖచ్చితంగా పవన్ కళ్యాణ్ గారే ముఖ్యమంత్రి అవుతారు... ఎలా అవుతారు అనేది ప్రజలు నిర్ణయిస్తారు. ప్రస్తుత ప్రభుత్వ చేతకానితనం వలన కావచ్చు, ప్రతిపక్షం చేతకానితనం వలన కావచ్చు పవన్ కళ్యాణ్ గారే ముఖ్యమంత్రి అవుతారు. సింగిల్ గా వస్తారు అని చెప్పలేనుగాని గవర్నమెంట్ ఏర్పడేది మాత్రం పవన్ కళ్యాణ్ గారి ఆధ్వర్యంలో జరుగుతుంది.

శతఘ్ని న్యూస్: శతఘ్నిన్యూస్ గురించి మీ అభిప్రాయం చెప్పండి?

నాగబాబు: ప్రస్తుత కాలంలో చాలా చానల్స్ ఉన్నాయి కానీ శతఘ్నిన్యూస్ కాన్సెప్ట్ మాత్రం చాలా బాగుంది. ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ గారు, మనోహర్ గారు వంటి పెద్ద పెద్ద వ్యక్తుల దృష్టిలో ఎలా పడాలి అని మాత్రమే ఆలోచిస్తారు. కాని శతఘ్నిన్యూస్ సామాన్య కార్యకర్తని వెలుగులోకి తీసుకు రవాలని చేసే ప్రయత్నం అభినందనీయం. ప్రతి మారుమూల గ్రామంలోని కార్యకర్తలు, వారు చేసే సేవా కార్యక్రమాలు ప్రచురిస్తుంది. ఏమి ఆశించకుండా పార్టీకి మరియు జనసైనికులకు మధ్య వారధిగా పనిచేస్తుంది. నేను చాలా వెబ్ ఛానల్ చూశాను ఈ తరహా ఛానల్ మీదే అని చెప్పవచ్చు. ప్రజలకు నిజమైన జనసైనికులని పరిచయం చేస్తోంది.

శతఘ్ని న్యూస్: పాఠకులకు మరియు ప్రజలకు మీరిచ్చే సందేశం?

నాగబాబు: రాష్ట్రం విడిపోయిన తరువాత చాలా రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి మన చంద్రబాబునాయుడు గారిని ముఖ్యమంత్రిని చేశాం కానీ ఆయన ఏమీ చేయలేకపోయారు. తరువాత ఆయన ఏమీ చేయలేక పోతున్నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి కొడుకు కదా అని, తండ్రి లాగా పనిచేస్తాడని వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి అవకాశం ఇచ్చారు. మొదటి రెండు సంవత్సరాల్లోనే ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. డబ్బు మీద వ్యామోహం లేని పవన్ కళ్యాణ్ గారు రాజకీయాల్లోకి వచ్చారు. పవర్ స్టార్ అయి ఉండి టాలీవుడ్ లో నెంబర్ వన్ హీరో అయి ఉండి ఒక సినిమాకు సంతకం చేస్తే 200 కోట్ల రూపాయలు అటువంటి వ్యక్తి రాజకీయాల్లోకి రావడం జరిగింది. అటువంటి వ్యక్తికి అవకాశం ఇస్తే ఇప్పటి తరానికి కాక తరువాత తరాలు కూడా బాగుపడతాయి. ఇంత నిజాయితీగా ఉన్న వ్యక్తికి సపోర్ట్ చేయకపోతే మనకు మనమే హాని చేసుకున్నట్లు అవుతుంది. నేను ప్రజలను ఓటు వేయమని అడగను పార్టీ నాయకులను ముగ్గురిని దృష్టిలో పెట్టుకుని ఎవరు ధన వ్యామోహం లేని వ్యక్తి..? ఎవరు నిస్వార్థంగా పని చేస్తారు..? పదవి లేకపోయినా ఎవరు ప్రజలకు సహాయం చేస్తున్నారు..? ఇవి దృష్టిలో పెట్టుకుని ఓటు వేయండి అని ప్రజలను కోరుతున్నాను.

శతఘ్ని న్యూస్ అడగగానే మీ విలువైన సమయాన్ని మాకు కేటాయించి మేము అడిగిన ప్రశ్నలకు ఎంతో ఓపికగా సమాధానం చెప్పిన మీకు శతఘ్ని న్యూస్ టీం తరపున ధన్యవాదములు నాగబాబు గారు. మరొకరితో "జనసేనతో నా ప్రయాణం" లో మళ్ళీ కలుద్దాం.